
ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్
STATE VISION

గురువారం 1-10-2026 పేజీలు : 16


## జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్-30 అమలు



**ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు నిర్వహించరాదు**

నిర్మల్ : సెప్టెంబర్ 30 : విజన్ ఆంధ్ర : జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని అక్టోబర్ 1 నుంచి 31 వరకు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు.

4 పేజీలో...

# సిరిసిల్ల అంటే సిరులకు నిలయం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



సిరిసిల్ల : సిరిసిల్ల అంటే సిరులకు నిలయం. కానీ గత బీఆర్ఎస్ పాలనలో తీసుకున్న నిర్ణయాల వల్ల సిరిసిల్లను ఉరిసిల్లగా మార్చారు.

మనిషి నాగరికత వస్త్రంతో ప్రారంభమైంది. అలాంటి వస్త్రాలకు సిరిసిల్ల అడ్డా. చేనేత కార్మికులు, చేతివృత్తులకు ఇది సిసలైన కేంద్రం. అగ్గిపెట్టెలో పట్టే చీరను తయారు చేయడం ఇక్కడి నేత కార్మికుల ప్రత్యేకత.

తెలంగాణ ఉద్యమ సమయంలో పాపారావు, కేకే మహేందర్‌రెడ్డి వంటి వారు సిరిసిల్ల అభివృద్ధి కోసం పనిచేస్తే... చీమలు పెట్టిన పుట్టలో విషపు పాములు చేరినట్టుగా కేసీఆర్, కేటీఆర్ సిరిసిల్లలో రాజకీయంగా ముందుకు వచ్చి పెద్ద ఎత్తున దోచుకున్నారు. 2009 ఎన్నికల్లో కేవలం 172 ఓట్లతో సిరిసిల్లలో కేటీఆర్ గెలిచారని, ఆ తర్వాత అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్ష కోట్ల మేర భారీగా ఆస్తులు కూడబెట్టుకున్నారు.

15 పేజీలో...

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి



**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

బెల్లంపల్లి సెప్టెంబర్ 30 విజన్ ఆంధ్ర : సాధారణంగా సాగుచేసే వరి పత్తి మొక్కజొన్న కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.

7 పేజీలో...

## మూసి భూసేకరణపై రైతులతో ఆర్డీఓ వెంకట్ రెడ్డి సమావేశం..

- ఎకరానికి 1800 గజాలు ఇవ్వాలని వినతి
- కన్వర్షన్,రిజిస్ట్రేషన్ ఫీజులు మాఫీ చేయాలని రైతుల విజ్ఞప్తి
- రైతులకు న్యాయం చేయాలని మాజీ మేయర్ అమర్ సింగ్ డిమాండ్

14లో...



## విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి



12లో...

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

బెల్లంపల్లి సెప్టెంబర్ 30 విజన్ ఆంధ్ర : ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ఇందూర్ కు చెందిన కాకతీయ విద్యాసంస్థల విద్యార్థుల సత్తా

- వారియర్స్ కప్ కైవసం
- వివిధ విభాగాల్లో 10 మంది విద్యార్థులకు పతకాలు.

నిజామాబాద్ సెప్టెంబర్30 : (విజన్ ఆంధ్ర )నల్గొండలో ఈ నెల 27న తెలంగాణ జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన షోటోకన్ 11వ తెలంగాణ రాష్ట్ర కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో నిజామాబాద్ కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ చాటారు.




3 పేజీలో...

## రెండు పంటలకు సాగునీరు అందించడమే నాలక్ష్యం

- జనవరిలో గండి రామారం లిఫ్ట్- 1 ప్రారంభం
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



6 పేజీలో...

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు



జన్నారం, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీ క్షలు చేసి మందులను పంపిణీ చేశారు. రాష్ట్రీయ బాల స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున జన్నారం మండలంలోని కలమడుగు గ్రా మంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల కు ఆర్ బిఎస్ కే వైద్యాధికారి డాక్టర్ గౌరీ శంకర్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షల తోపాటు వి విధ రకాల వ్యాధులకు పరీక్షలు, స్కానింగ్ లు చే సి మందులను పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు కట్ట రాజమౌళి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ బిఎస్ కే వారు పాఠశాలకు వచ్చి విద్యార్థులకు అన్ని రకాల పరీక్ష లు చేసి మందులు అందగించడం గొప్ప విషయమ ని విద్యార్థులందరు ఇలాంటి గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో ఆర్ బిఎస్ కే సిబ్బంది శైలజ,ఉపాధ్యాయ బృందం ,విద్యార్థులు పాల్గొన్నారు.

# పరికరాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

## - ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు సీలం చిన్నయ్య భరోసా



ముధోల్ : సెప్టెంబర్ 29 : విజన్ ఆంధ్ర : ముధోల్ గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో పారిశుద్ధ్య సిబ్బంది ప్రతిరోజూ ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరిస్తున్నారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను సేకరించి నిర్ణీత ప్రదేశాలకు తరలిస్తున్నారు.ఇంటింటి చెత్త సేకరణతో గ్రామంలోని వీధులు, ప్రధాన రహదారులు, కాలనీల్లో చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకుంటున్నారు. దీంతో పరిసరాల పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు దోమలు, ఈగలు వృద్ధి చెందకుండా నివారించవచ్చని అధికారులు తెలిపారు. ప్రజలు కూడా తమ ఇళ్లలో ఉత్పత్తయ్యే చెత్తను బయట పడేయకుండా చెత్త సేకరణ సిబ్బందికి అందించాలని సూచించారు.

గ్రామ ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఉంచి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, కాలువల్లో చెత్త వేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని గ్రామపంచాయతీ అధికారులు పేర్కొన్నారు.ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం నిరంతరం కొనసాగిస్తూ ముధోల్ గ్రామపంచాయతీని పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించి పారిశుద్ధ్య నిర్వహణలో భాగస్వాములు కావాలని కోరారు.

# తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షల ప్రకటన

## – హాల్ టికెట్, ఆధార్ కార్డు తప్పనిసరి

నస్పూర్ (మంచిర్యాల), సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఆధ్వర్యంలో జరగనున్న ఎస్సెస్సీ (టాజ), ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షలు అక్టోబర్ 11 నుండి 17 వరకు జరుగుతాయని మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి (ఇజుూ) శ్రీ పి. చంద్రయ్య ఒక ప్రకటనలో వెల్లడించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈ క్రింది నిబంధనలను పాటించాలని సూచించారు: హాల్ టికెట్ డౌన్‌లోడ్: అభ్యర్థులు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ www.telanganaopenschool.org నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. గుర్తింపు కార్డు తప్పనిసరి: ప్రతి పరీక్ష రోజున డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్‌తో పాటు ఒరిజినల్ ఆధార్ కార్డును పరీక్షా కేంద్రానికి తప్పనిసరిగా వెంట తీసుకురావాలి. పరీక్షా కేంద్రం పరిశీలన: పరీక్ష రోజున చివరి నిమిషంలో ఎలాంటి ఇబ్బందులు, గందరగోళం తలెత్తకుండా ఉండేందుకు కనీసం రెండు రోజుల ముందే తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని స్వయంగా సందర్శించి చూసుకోవాలి. సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకుని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా విద్యాశాఖ అధికారి విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# అక్కపెల్లిగూడ పాఠశాల విద్యార్థికి రన్నింగ్ పోటీలో ప్రథమ బహుమతి



జన్నారం, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర) : అక్కపెల్లి గూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి బోడ శివమ్ రన్నింగ్ లో ప్రథమ బహుమతి సాధించాడు. మం గళవారం రోజున జరిగిన జిల్లాస్థాయి ని డబ్ల్యు ఎస్ఎన్ 2026 స్పోర్ట్స్ మీట్ రన్నింగ్ విభాగంలో జన్నారం మండలంలోని పోనకల్ గ్రామ పరిధికి చెందిన అక్కపెల్లిగూడ మండల పరిషత్ ప్రాథమి క పాఠశాల విద్యార్థి బోడ శివమ్ ప్రథమ బహుమ తి సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని మండల విద్యాధికారి బాణావత్ రాజేం దర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కు మార్, పిఆర్ టియూ మండల అధ్యక్షప్రధాన కార్య దర్శులు కట్ట రాజమౌళి, అనుముల రాజన్న పాఠ శాల ప్రధానో పాధ్యాయులు జాజాల శ్రీనివాస్, చై ర్మన్ రమాదేవి, ఉపాధ్యాయ బృందం అభినందిం చారు.

# జమిస్తాపూర్‌లో భూముల రీసర్వేపై జరిగిన అవగాహన సదస్సు లో పాల్గొన్న రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ.



మహబూబ్ నగర్ : మహబూబ్‌నగర్ రూరల్ మండలం జమిస్తాపూర్ గ్రామంలో చేపట్టనున్న భూముల రీసర్వేపై బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సు లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రీ సర్వే చేపట్టినట్లు,ఇప్పటికీ చెరువులు,కుంటలు,గ్రామ కంఠం,ప్రభుత్వ భూమి, ఆబాది రీ సర్వే చేసినట్లు,పట్టా భూముల పై

గ్రామంలో చేపట్టనున్న రీసర్వే ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామసభ నిర్వహించినట్లు తెలిపారు. రీసర్వేలో భాగంగా ఆధునిక రోవర్ సర్వే సాంకేతికత ద్వారా భూములను ఖచ్చితంగా కొలిచి, వాటి హద్దులను నిర్ధారించనున్నట్లు చెప్పారు.

రీసర్వే పూర్తయిన అనంతరం భూముల సరిహద్దులను స్పష్టంగా గుర్తించి, భూ యజమానులకు ఇబ్బందులు లేకుండా ల్యాండ్ పార్సిల్ మ్యాప్(ఎ్రావీ )అందజేస్తామని తెలిపారు. భూముల హద్దులు, రెవెన్యూ రికార్డులకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రీసర్వేను పకడ్బందీగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. రీసర్వే ప్రక్రియలో గ్రామస్తులు అధికారులకు పూర్తి సహకారం అందించాలని అదనపు కోరారు.

గ్రామసభలో మహబూబ్‌నగర్ రూరల్ తహసీల్దార్ శ్రీనివాసులు, మండల సర్వేయర్, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాగౌడ్‌ను పరామర్శించిన పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి

సారంగాపూర్ : ఇటీవల మరణించిన నర్సాగౌడ్ భార్య మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, సర్పంచ్ కూనేరు భూమన్న నాయకులు నర్సాగౌడ్‌ను వారి నివాసంలో పరామర్శించారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, ధైర్యం చెప్పారు.

# పదో తరగతి పరీక్షల పాత పేపర్ల అమ్మకానికి కొటేషన్ల గడువు పొడిగింపు: డీఈవో పి. చంద్రయ్య

నస్పూర్(మంచిర్యాల), సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): పదవ తరగతి మార్చి 2025 మరియు జూన్ 2025 పబ్లిక్ పరీక్షల స్పాట్ వాల్యుయేషన్‌కు సంబంధించిన పాత పేపర్లను విక్రయించడానికి స్థానిక వ్యాపారుల నుండి ఆహ్వానించిన కొటేషన్ల దాఖలు గడువును తేదీ 03.10.2026 (శనివారం) వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి (ఇజుూ) శ్రీ పి. చంద్రయ్య గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పేపర్లను కొనుగోలు చేయదలచిన స్థానిక వ్యాపారులు లేదా ఏజెన్సీలు నిబంధనల ప్రకారం తమ కొటేషన్లను సమర్పించాల్సి ఉంటుంది. ధరావతు సొమ్ము (EMD): రూ. 10,000/- (అక్షరాలా పది వేల రూపాయలు మాత్రమే) “జిల్లా విద్యాశాఖ అధికారి, మంచిర్యాల” పేరిట తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ (ఇ.ఇ.) జతపరచాలి. కొటేషన్ సమర్పణ: కిలో పాత పేపరుకు కొనుగోలు చేసే ధరను స్పష్టంగా పేర్కొంటూ, కొటేషన్‌ను సీల్డ్ కవర్‌లో ఉంచాలి. చివరి తేదీ, సమయం: డి.డి. మరియు సీల్డ్ కొటేషన్లను 03.10.2026 (శనివారం) సాయంత్రం 4:00 గంటల లోపు స్వయంగా సమర్పించాలి. స్థలం: జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయము, సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయం, మంచిర్యాల. ఆసక్తి గల వ్యాపారులు నిర్ణీత గడువులోగా కార్యాలయంలో హాజరై తమ సీల్డ్ కొటేషన్లను సమర్పించాలని డీఈవో సూచించారు.

# భూత్పూర్ జడ్.పి. ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మధుసూదన్ నాయక్



మహబూబ్‌నగర్ తేదీ: 30 సెప్టెంబర్ 2026 :భూత్పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రాను)ను బుధవారం రోజున స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న పరిశుభ్రత (శానిటేషన్) కార్యక్రమాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. వారి చదువు, విద్యా పురోగతి మరియు పాఠశాలలో అందిస్తున్న విద్యా సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలపై ఉన్న అవగాహనను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులు చిన్నతనం నుంచే నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకుని, వాటిని సాధించేందుకు క్రమశిక్షణతో కష్టపడి చదవాలని పిలుపునిచ్చారు. సమయాన్ని వృథా చేయకుండా బాగా చదువుకుని, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సరైన ప్రణాళికతో చదివితే ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చని విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు.

పాఠశాల ఆవరణను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా శానిటేషన్ చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఉపాధ్యాయులకు, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ఇందూర్ కు చెందిన కాకతీయ విద్యాసంస్థల విద్యార్థుల సత్తా

**వారియర్స్ కప్ కైవసం**

**వివిధ విభాగాల్లో 10 మంది విద్యార్థులకు పతకాలు.**




నిజామాబాద్ సెప్టెంబర్30 : (విజన్ ఆంధ్ర )నల్గొండలో ఈ నెల 27న తెలంగాణ జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన షోటోకన్ 11వ తెలంగాణ రాష్ట్ర కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో నిజామాబాద్ కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ చాటారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పోటీల్లో కాకతీయ విద్యాసంస్థలకు చెందిన 10 మంది విద్యార్థులు పాల్గొని వివిధ విభాగాల్లో పతకాలు సాధించారు. వారియర్స్ కప్‌ను కాకతీయ విద్యార్థులు సొంతం చేసుకున్నారు. అండర్-14 విభాగంలో షరీఖా ఫిర్దౌస్ కటా, కుమిటేలో ప్రథమ స్థానాలు సాధించగా.. బి. హర్షిత కుమిటేలో ద్వితీయ, కటాలో తృతీయ స్థానం సాధించింది. బి. హితజ్ఞ కటాలో తృతీయ స్థానంలో నిలిచింది.

అండర్-13 విభాగంలో జి. శ్రీకారి కటాలో ప్రథమ, కుమిటేలో ద్వితీయ స్థానం సాధించగా.. చ. ఐశ్వర్య కటాలో తృతీయ స్థానాన్ని దక్కించుకుంది. అండర్-12 విభాగంలో షీమా నాజ్ కుమిటేలో ద్వితీయ, కటాలో తృతీయ స్థానం సాధించారు. ఎ. రిషిక, జి. హరిప్రియ, కె. వైష్ణవి, చ. ఆరాధ్య లు కారట విభాగంలో తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు కరాటే మాస్టర్ బ్రహ్మని ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను కాకతీయ ఒలంపియాడ్ మంజీరా క్యాంపస్ యాజమాన్యం అభినందించారు. విద్యార్థులతో పాటు కరాటే మాస్టర్ చిన్నారి బ్రహ్మని సేవలను సైతం యాజమాన్యం ప్రశంసించారు.

# ధర్మసాగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ శ్రేణుల నిరసన

**"హిందూ సమాజ మనోభావాలను దెబ్బతీసే వ్యాఖ్యలు చేయొద్దు"**

**- బీజేపీ శ్రేణుల నినాదాలు**

ధర్మసాగర్, సెప్టెంబర్ 30: ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఇటీవల శ్రీరాముడు, శివుడిపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ధర్మసాగర్ మండలంలో బీజేపీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. చేతుల్లో బీజేపీ జెండాలు పట్టుకుని, నినాదాలు చేస్తూ తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 28న న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ దక్షిణ భారతీయులను ద్రావిడులు, ఉత్తర భారత నాయకులను ఆర్యులుగా పేర్కొంటూ, దక్షిణ భారతీయులు శివ భక్తులు, ఉత్తర భారత నాయకులు రామ భక్తులని వ్యాఖ్యానించారు. అలాగే "శ్రీరాముడు ధనికుల దేవుడు, శివుడు పేదల దేవుడు" అని ఆయన కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడిపై కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు వారి అహంకారానికి, హిందూ వ్యతిరేక బుద్ధికి నిదర్శనం. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఎంతకైనా దిగజారే వీరు ఇప్పుడు దేవుళ్ల మధ్య కూడా విభజన గీతలు గీస్తున్నారు. అని అన్నారు

నిరసన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బైరిపాక కుమార్ మండల ప్రధాన కార్యదర్శి శివ భాజపా జిల్లా మండల యువజన నాయకులు శ్యామ్ , రఘు దీర్ మరియు అమరేందర్ రెడ్డి, గంకిడి వెంకట్ రెడ్డి , మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# గందరగోళం లా డబల్ బెడ్ రూముల బాగోతం

**- బాల్కొండ లో డబుల్ బెడ్ రూముల బాగోతాలు**

**- జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు**

**-ఆందోళన చెందుతున్న దరఖాస్తు దారులు**

బాల్కొండ(నిజామాబాదు జిల్లా) విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 30:- తెలంగాణ ప్రభుత్వశీ ప్రజా పాలన, గ్రామ సభలు ఏర్పాటు చేయగ డబల్ బెడ్ రూముల కోసం దరఖాస్తుల నమోదు చేసిన రిజిస్టర్లు కనపడ కుండా పోయిందని బాల్కొండ లో బుధవారం రోజు బాల్కొశీడ 2వ విడుత డబల్ బెడ్ రూముల లక్కీ డ్రా ఎంపిక ఆపి వెయ్యాలని సభలో హాజరైన ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేయడంతో దాదాపు మూడు గంటల పాటు సభను ఆపి వేసిన అనంతరం 2వ విడుత డబుల్ బెడ్ రూము ఎంపిక ఆపి వేసినట్లు అధికారులు తెలియజేసారు..2వ విడుత డబల్ బెడ్ రూము అనర్హుల జాబిత మరియు ఆన్లైన్ నంబర్లు ఉన్న వారి (99) మంది లబ్ది దారుల జాబితా లో క్రమ సంఖ్య (01) నుండి (54) ఇంటి నుంబర్ లు ఉండగా క్రమ సంఖ్య (01) నుండి (55)నుండి (99) వర్కకు ఇంటి నెంబర్లు ఎందుకు చూపలేదని ప్రజలు నిలదీయ డంతో అధికారులు కంగూ తిన్నారు.సభ గందర గోలానికి దారి తీయగ ఆన్లైన్ వ్యవహారంలో అనర్హుల జబితాలో ఆన్లైన్ నెంబర్ లేకుండానే సీరియల్ నెంబర్ 1 నుండి 407 వరకు ఇంటి నెంబర్లు ఉన్నాయ.కానీ 408 నుండి 987 ఆన్లైన్ నుంబర్లు ఇచ్చి, ఇంటి నెంబర్లు ఎందుకు చూయించ లేదని,దీన్ని అదునుగా చేసుకొని కొంత మంది బ్రోకర్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇంటింటి సర్వే కోసం వస్తున్నా రని తమ దరఖాస్తులు ఆన్లైన్ లో ఎక్కించడానికి కొంత సమర్పించుకుంటే మీ దర ఖాస్తులు ఆన్లైన్ లో చేరుస్తా మని ప్రచారం చేశారు, దింతో కొందరు తెలివి పరులు డబల్ బెడ్ రూమ్ ఎలాగైనా కావాలనే ఉద్దేశం తో తమ పేర్లను లోపా యికారి " ఆమ్యామ్యా యా " ఒప్పందంలో భాగంగా ఐదు నుండి 10 వేల వరకు నజ రాణాలు ఇచ్చుకొని ఆన్లైన్ లో నంబర్లు ఉండేలా చూసు కున్నారని తెలుస్తుంది. బుధవారం సభలో తమ దరఖాస్తులు ఎక్కడా అని లబ్ధిదారులు ప్రశ్నిస్తే యే సమాధానం చెప్పలేక ఉండి పోయారు.పైగా ఆన్లైన్ నంబర్లు కేటాయించిన లబ్ది దారు లందరూ ఉన్నత సంపన్న వర్గాల చెందిన కుటుంబాల వారు కావడం విశేషం.ఇందులో కింది స్థాయి నుండి ఎం. పి .డి.ఓ స్థాయి వరకు ఎంత అవినీతి జరిగిందో అర్థం అవుతుందని జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ సంఘాల వారు ఆవేదన



వ్యక్తం చేస్తున్నారు.దీనిపై సబ్ కలెక్టర్ స్థాయి అధికారి నేతృత్వంలో విచారణ చేస్తే నిజ నిజాలు బయటికి వస్తాయని శుక్రవారం వారం రోజున జిల్లా కలెక్టర్ కు ఈ నెల 25 న ఫిర్యాదు చేసారు. ఆన్లైన్ లో నమోదు కాకుండా చేయడం ఇదేశ లాజిక్కో అర్థం కావడం లేదని ప్రదీప్ కుమార్, నర్సింగ్ రావు లు ప్రశ్నిస్తున్నారు. "తప్పులు చేసినోళ్ళు సంపాదించుకొని పోయారని " నష్ట పోయింది ప్రజలే అంటున్న నిజామాబాదు జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ సామాజిక సాంస్కృతిక విభాగం అధ్యక్ష కార్యదర్శులు ప్రదీప్ కుమార్, నర్సింగరావు ఆరోపిస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్రూమ్ ల పంపిణీ "లక్కీ డ్రా" పేరుతో ప్రజానీకం ముందు డ్రామా ఆడి డబల్ బెడ్ రూమ్ ల ఎంపికల్లో ఉద్యోగులకు, ఆర్థికంగా, వ్యవ సాయ భూములు,ఇల్లు ఉన్న వారికే ఇచ్చు కున్నట్లు ఆరోపణ లు అనేకంగా ఉన్నాయని సభలో ఉన్న వారు ఆరో పించారు.తాము అన్ని రకాల అర్హతలు ఉన్నాయని ఎలాంటి వ్యవసాయ భూములు లేవని డబల్ బెడ్ రూముల ధరఖాస్తులకు " ఆన్లైన్ నుంబర్ కోసం కొందరు డబ్బులు ఇచ్చిన వారి ధరఖాస్తుల కే ఆన్లైన్ నుంబర్లు ఇచ్చారాని ప్రజలు విమర్శించారు.మొదటి విడుత ప్రజా పాలన లో (01-01- 2024) బి.ఎల్. కే /సి 21/ 010,అలాగే గ్రామ సభలో (23-01-2024)రసీదు నెం బి.ఎల్. కే /సి 18/0064 , అలాగే గ్రామ సభలో రిజిస్టర్ లో క్రమ సంఖ్య (06), పైగా హైదరాబాద్ లోని జ్యోతి రావు పూలే ముఖ్య మంత్రి కార్యా లయంలో దరఖాస్తూ నెం 01112024 111239, పా. పా. రసీదు నెం బి.ఎల్. కే /సి 18/0063, అలాగే గత గ్రామ కార్యదర్శి నమోదు సంఖ్య 2092 05/6776623,ఫోన్ మెసేజ్ కూడా ఇచ్చారని,కానీ 2వ విడుత డబల్ బెడ్ రూముల్లో కూడా మా పేర్లు లేవని వారు ఆరోపించారు. తమ దరఖాస్తులు చేసుకోగా రిజిస్టర్ లో క్రమ సంఖ్య (05) నమోదు చేసారని గత గ్రామ కార్యదర్శి విచారణ చేసి మా పేర్లు ఆన్లైన్ లో నమోదు చేయలేదని కొందరు ఆరోపించారు.

ఒకేరోజు రెండు సభలా ?

బాల్కొండ నియోజకవర్గ కేంద్రంలో డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపిక గ్రామ పంచాయతీ కార్యా లయంలో బుధవారం ఉదయం 10 గంటలకు గ్రామ సభ నిర్వహించగా ఇదే రోజున రెవెన్యూ శాఖ వారు డబల్ బెడ్ రూమ్ లబ్దిదారులు ఎంపిక ఉదయం 11 గంటలకు రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేయడంలో ఆంతర్యం ఏమిటో ఎవరికి తెలియడం లేదు, అధికార పార్టీ ఎంపిక చేసిన లబ్ధిదారులు ఎంపిక జాబితాలో అనేక అవక తవకలు ఉన్నాయని గ్రామ ప్రజలతో పాటు అన్ని రాజ కీయా పార్టీల నాయకులు రైతు వేదికలో ఉన్న అధికారులతో వాగ్వివాదం జరిగిన అనంతరం కొన్ని గంటల పాటు లక్కీ డ్రా వాయిదా పడింది. ఇలా చేస్తే ఏ సమస్య రాదు

బాల్కొండ లో 2 వ విడుత డబల్ బెడురూము ల జాబితాను రద్దు చేయాలనీ బాల్కొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల సునీల్ కుమార్ గారికి విజ్ఞప్తి చేసారు. లేని పక్షంలో పార్టీకి మీకు చెడ్డ పేరు వస్తుందని ఆయన విజ్ఞప్తి చేస్తూ రెండో విడుతా డబల్ బెడ్ రూముల ఎంపిక బాల్కొండలోని అన్ని కులాల పెద్ద మనుషు లతో లబ్దిదారుల ఎంపిక చేయిస్తే ఎలాంటి సమస్యలు రావని విజ్ఞప్తి చేస్తున్నాను.



# పంతులుతండా పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 30 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని పంతులుతండా ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిన్నా నాయక్ గారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం మరియు వారి విద్యాభివృద్ధికి గ్రామపంచాయతీ తరఫున ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందుబాటులోఉన్నాయని,గ్రామ ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్-30 అమలు

## ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు నిర్వహించరాదు

నిర్మల్ : సెప్టెంబర్ 30 : విజన్ ఆంధ్ర : జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని అక్టోబర్ 1 నుంచి 31 వరకు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు. సెక్షన్--30 అమలులో ఉన్న సమయంలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, నిరసనలు, బహిరంగ సభలు, సమావేశాలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే కార్యక్రమాలు నిర్వహించరాదని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, వదంతులు, మత విద్వేషాలు, సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులు, వీడియోలు, సందేశాలను ప్రచారం చేసిన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి పోలీసు శాఖకు సహకరించాలని, బహిరంగ కార్యక్రమాలు నిర్వహించాలంటే సంబంధిత పోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని ఆమె సూచించారు.

# ప్రముఖ వైద్యుడు అప్పాల సుధాకర్ సహకారంతో స్కూలు పిల్లలకు బ్యాగుల పంపిణీ

భూపాలపల్లి జిల్లా,రేగొండ, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర )రేగొండ మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ అప్పాల. సుధాకర్ హనుమకొండలో ప్రముఖ వైద్యుడిగా సేవలందిస్తున్నారు. తన సొంత ఊరైన రేగొండ మండలం దమ్మన్నపేటలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు బుధవారం తన సొంత ఖర్చులతో స్కూలు బ్యాగులు పంపిణీ చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. పుట్టిన ఊరికి ఎంతో కొంత సేవ చేయాలనే దృక్పథంతో స్కూల్ విద్యార్థులకు పంపిణీ చేయడం చాలా సంతోషకరమైన విషయం అని అలాగే గ్రామానికి మరిన్ని సేవలు చేసి గ్రామ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించాలని స్థానిక సర్పంచ్ గంజి అరుణా- రజనీకాంత్, గ్రామ పెద్దలు చక్రధర్ రావు, మరియు వారి సోదరులు రవీందర్,రమణయ్య,రాఘవులు, పాఠశాల ఉపాధ్యాయులు,



విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలి

బోథ్. సెప్టెంబర్ 30. (విజన్ ఆంధ్ర) చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ మల్లేష్ అన్నారు. బుధవారం సోనాల మండలంలోని పార్డి ( కే) గ్రామపంచాయతీలో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ, సమానత్వం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం




సోనాల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్ సింగ్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో చట్టాలపై సరైన అవగాహన లేక తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని, తప్పుడు మార్గంలో వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సోనాల తహసిల్దార్ మల్లేష్, సోనాల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్ సింగ్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యుడు కాంలే . భీంరావు, ఉప సర్పంచ్ అశోక్, సీనియర్ అసిస్టెంట్ మురళి, గ్రామపంచాయతీ కార్యదర్శి, అమనిక, టెక్నికల్ అసిస్టెంట్, సురేష్, జూనియర్ అసిస్టెంట్ జీవన్, జిపిఓ అనుజ్ఞ, వార్ సభ్యులు నగేష్, జైతు, ప్రజలు పాల్గొన్నారు.

# 'ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి'

మందమర్రి, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర) : ఎన్నికల సంఘం ప్రజల విశ్వాసానికి ప్రతీకగా ఉండాలే తప్ప,ప్రజల్లో అనుమానాలు కలిగించే కేంద్రంగా మారకూడదని,ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానం ప్రజలకు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక రామకృష్ణాపూర్ సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అక్టోబర్ 1 న మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి శ్రీనివాస్,మండల కార్యదర్శి సత్యనారాయణ,జిల్లా సమితి



సభ్యులు పౌలు,వెంకటస్వామి, గోపీ,సాంబయ్య,కౌన్సిలర్లు సాంబయ్య,ముని తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘ సభ్యులకు విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన సదస్సు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 30 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో బుధవారం రోజున ఎల్ఎస్సిఎస్ లోని సర్వ సమావేశంలో భాగంగా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సిద్దిపేట వారి ఆధ్వర్యంలో ప్రాథమిక సహకార సంఘ సభ్యులకు మరియు విత్తనోత్పత్తి రైతులకు విత్తనోత్పత్తిపై అవగాహన మరియు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. సిద్దిపేట జిల్లాలో విత్తనోత్పత్తిని ప్రోత్సహించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు నాబార్డ్ ఆధ్వర్యంలో మూడు సహకార సంఘాలను (జగదేవపూర్, హుస్నాబాద్, గంగాపూర్ ) ఎంపిక చేయడం జరిగిందన్నారు. అనంతరం నాబార్డ్ డిడిఎం నిఖిల్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన వరి విత్తనాలను అందించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, రైతులకు నాణ్యమైన విత్తనాలే కాకుండా సహకార సంఘాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు విజ్ఞాన




కేంద్రం, సిద్దిపేట శాస్త్రవేత్త డా.పల్లవి మాట్లాడుతూ ఫౌండేషన్ విత్తనాలను ఉపయోగించడం ద్వారా 10 నుంచి 15 శాతం వరకు దిగుబడి పెరిగే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతం తెలంగాణలో 90 నుంచి 95 శాతం వరి విత్తనాల మార్కెట్ ప్రైవేట్ విత్తనాల ఆధిపత్యం కొనసాగుతుండటంతో రైతులపై అధిక భారం పడుతోందని తెలిపారు. దీనిని తగ్గించేందుకు రైతులే నాణ్యమైన విత్తనోత్పత్తి చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం కింద ప్రతి సహకార సంఘం పరిధిలో ఐదు ఎకరాల్లో సాగు చేసేందుకు ఐదుగురు రైతులకు కేఎన్ఎం – 1638 (సన్న రకం) బ్రీడర్ సీడ్ అందజేశామని తెలిపారు. పచ్చిరోట్ట ఎరువులైన జనుము విత్తనోత్పత్తికి రైతులు మొగ్గు చూపిస్తున్నారు. కావున రైతులకు 30 నుండి 40 ఎకరాలకు జనుము విత్తన్నాన్ని అందించడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. వరి పంటలో విత్తన ఉత్పత్తి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వేల్పుల పూజ, శాస్త్రవేత్త సరిత,విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య,సీఈవో ప్రవీణ్, డైరెక్టర్లు,60 మంది రైతులు పాల్గొన్నారు.

# చిన్నారుల విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలే పునాది

## ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి

జన్నారం, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర) : చిన్నారుల విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలే పునాది అని ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి అన్నారు. పో షణ మాసం సందర్భంగా బుధవారం రోజున జన్నారం మండలంలోని తిమ్మాపూర్ అంగన్వాడీ కేంద్రం -2లో పోషణ మాసం ఉత్సవాలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గర్భిణిలకు, బాలింతల కు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. గర్భ ధారణ సమయంలో తీసుకోవాల్సిన సమతుల ఆ హారం, శిశువుకు తల్లిపాల ప్రాధాన్యత, చిన్నారు లకు అందించాల్సిన పోషక విలువలతో కూడిన ఆహారంపై వివరించారు.ముఖ్యంగా ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, పండ్లు తదితర పోషకాహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. అ నంతరం సూపర్వైజర్ వెంకటలక్ష్మి మాట్లాడు తూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రాథమిక వి ద్యతో పాటు ఆటలు, పాటలు, కథలు, బోధనోప కరణాల ద్వారా నేర్చుకునే అవకాశాలు కల్పిస్తున్న ట్లు తెలిపారు. 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారులను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రా లకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. చిన్న వయస్సులోనే పిల్లల్లో విద్యపై ఆసక్తి పెంపొం దించడం, మంచి అలవాట్లు అలవర్చడం, ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాలు ఎం తో దోహదపడతాయని తెలిపారు. గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ



కేంద్రాల ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి కళ్యాణి, ఉప సర్పంచ్ నగేష్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు బీనా, ఏఎన్ఎం మాధవి,అంగన్వాడీ కార్యకర్తలు, జమున, జాడి సంజీవరాణి, ఆశా రజిత,ఆయాలు, గర్భిణులు, బాలింతలు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు...



## పోషణ మాసం పై అవగాహన

లక్సెట్టిపేట సెప్టెంబర్, 30(విజన్ ఆంధ్ర ) పోషణ మాసంలో భాగంగా హన్మంతపల్లి అంగన్ వాడీ కేంద్రంలో పోషకాహారంపై బుధవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐ సిడిఎస్ సూపర్ వైజర్ ఆర్. పద్మ మాట్లాడుతూ.. గర్భిణీలకు సరైన సమతుల్య ఆహారం తీసుకోవాల్సి ఉందని, పుట్టబోయే బిడ్డ తల్లి ఇద్దరూ కూడా ఆరోగ్యంగా ఉంటారని, అందుకే సరైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. 3-6 సంవత్సరాల పిల్లలను తప్పనిసరిగా అంగన్ వాడీ కేంద్రంలో పంపించాలని, అంగన్ వాడీ ప్రీస్కూల్ విద్య అందించడం జరుగుతుందని, పోషకాహారం కూడా ఇవ్వడం జరుగుతుందని, అంగన్ వాడీ సేవలను వినియోగించుకోవాలని తల్లులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేదం మల్లేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.అనురాధ, వెంకట్రావుపేట్ సెక్టార్ అంగన్ వాడీ టీచర్లు, సెక్టార్ సూపర్ వైజర్, ఆశ సి హెచ్. కళ , తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ లో బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 30 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులు పెద్ద సంఖ్యలో బుధవారం రోజున సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సిరిసిల్ల మీటింగ్ కు తరలించడంతో హుస్నాబాద్ బస్టాండ్ లో సమయానికి బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గంటల తరబడి వేచి ఉన్న ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కొందరు ప్రయాణికులు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఆర్టీసీని మంత్రి పొన్నం ప్రభాకర్ యొక్క అధికార దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.హుస్నాబాద్ డిపోలో 50 బస్సులు కేవలం ముఖ్యమంత్రి మీటింగ్ పేరుతో పంపారని దింతో తీవ్ర ఇబ్బందుల్లో హుస్నాబాద్ ప్రయాణికులు ఎదుర్కొంటున్నామన్నారు. .బస్సులు రాకపోవడముతో హుస్నాబాద్ నిర్మాణుష్యంగా మారింది.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 30 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బిజెపి మాజీ మండల అధ్యక్షుడు వేముల ప్రభాకర్ రెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ బుధవారం రోజున పోట్లపల్లి గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులైన ఆయన భార్య సరళ, కుమారుడు క్రిష్ణ రెడ్డిలను ను పరామర్శించారు. ప్రభాకర్ రెడ్డి మృతిపట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిజెపి కోసం ప్రభాకర్ రెడ్డి అందించిన సేవలను మంత్రి గుర్తు చేసుకున్నారు. పార్టీ కార్యకర్తగా,మండల అధ్యక్షుడిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.కష్టకాలంలో కుటుంబ సభ్యులకు పార్టీ శ్రేణులు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.అనంతరం అదే గ్రామంలో మరణించిన గజ్జెల లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను, హుస్నాబాద్ పట్టణ మాజీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ తల్లి దొడ్డి అనసూర్య మరణించిన విషయంలో దొడ్డి శ్రీనివాస్ గారిని కేంద్రమంత్రి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కోలాగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, పార్లమెంట్ కన్వీనర్ కార్పొరేటర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,



బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశం,బీజేపీ నాయకులు మాచర్ల కుమారస్వామి,పైడిపల్లి పృద్వీరాజ్ గౌడ్, లక్కిరెడ్డి తిరుమల, తోట స్వరూప, ఉప్పరపల్లి శ్రీనివాస్, హుస్నాబాద్,కోహెడ, చిగురుమామిడి, బిందెవరపల్లి, బిజెపి మండలాల అధ్యక్షులు బుక్యా సంపత్ నాయక్, జాలిగం రమేష్, పోలోజ.సంతోష్,శ్రీరామోజు శ్రీనివాస్, దుబాయి శ్రీనివాస్, ఉప్పరపల్లి శ్రీనివాస్, సర్పంచ్ లు రాచపల్లి శ్రీనివాస్, మ్యాకాల స్వర్ణలతసురేందర్ రెడ్డి,కాతాం ఆమూల్యరాజశేఖర్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు 467 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూ కు హాజరు

మహబూబ్‌నగర్: జిల్లాలో ఖాళీగా ఉన్న 165 అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగా గత రెండు రోజులుగా నిర్వహించిన ఇంటర్వ్యూలకు మొత్తం 494 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 467 మంది అభ్యర్థులు హాజరయ్యారు.

మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్ పోస్టుల ఇంటర్వ్యూలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తన ఛాంబర్‌లో నిర్వహించారు.

ఈ ఇంటర్వ్యూ ప్యానెల్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎ. శ్రీనివాసులు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో తల్లీబిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం

## తృణధాన్యాలతో రక్తహీనత నివారణ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 30 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పంజాగుట్ట తండాలోని అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ ఐసీడీఎస్ సెక్టార్ సీడీపీఓ లింగాల సుశీల, సూపర్‌వైజర్ జాటోతు తేజస్విని మాట్లాడారు.గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంతో తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. రాగి, సజ్జలు, జొన్నలు, గోధుమలు, సోయాబీన్, ఆకుకూరలు, కాయగూరలు, పాలు, గుడ్లు వంటి పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. వీటితో రక్తహీనతను నివారించవచ్చున్నారు. గర్భిణీలకు తొలి వెయ్యి రోజులు కీలకమని, అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం, చిన్నారులకు బాలామృతం అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్



డాక్టర్ తిరుపతి నాయక్ హాజరయ్యారు.అనంతరం గర్భిణీలకు గ్రామ ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు పూలు, పండ్లు, చీర, గాజులు అందించి సంప్రదాయబద్ధంగా సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## గాదిగూడలో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి

కలెక్టర్ రాజర్షికి TAGS వినతి

గాదిగూడ, సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర ): మారుమూల ఆదివాసీ ప్రాంతమైన గాదిగూడ మండలంలో నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టాగ్స్) నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గాదిగూడ మండలంలోని ఆదివాసీ విద్యార్థులు నర్సింగ్ విద్య అభ్యసించాలంటే దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన అనేక మంది విద్యార్థులు ఖర్చులు భరించలేక ఉన్నత విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. మండల కేంద్రంలోనే నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే స్థానిక ఆదివాసీ విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు నర్సింగ్ విద్యతోపాటు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని తెలిపారు. ప్రభుత్వం స్పందించి గాదిగూడకు నర్సింగ్ కళాశాలను మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు.

# పద్మశాలి కులాన్ని కించపరిచేలా వ్యాఖ్యానించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

## పద్మశాలి సంఘం నాయకుడు పంతకాని శ్రీనివాస్ నేత డిమాండ్

భూపాలపల్లి సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర ) చేనేత వృత్తితో దేశ సంస్కృతిని చాటుతున్న పద్మశాలి కులాన్ని కించపరిచేలా వ్యాఖ్యానించిన సిరిసిల్ల పట్టణానికి చెందిన బత్తుల శ్రీనివాస్ అనే వ్యక్తిని కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, పద్మశాలి సంఘం జాతీయ నాయకుడు పంతకాని శ్రీనివాస్ నేత బుధవారం మహాదేవపూర్ లో డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన బత్తుల శ్రీనివాస్ అనే వ్యక్తి పద్మశాలి కులాన్ని కించపరుస్తూ అసభ్య వ్యాఖ్యలు చేసి యూట్యూబ్ వాట్సాప్ ఫేస్బుక్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో యావత్ పద్మశాలి కులస్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. పద్మశాలి కులం శ్రమను నమ్ముకునే కులం. మార్కండేయ వారసులుగా చేనేత రంగాన్ని బ్రతికిస్తున్న మమ్మల్ని దూషించడం సరికాదు ఇది మా ఆత్మగౌరవాన్ని కించపరిచే చర్యగా భావిస్తున్నాము. పద్మశాలి కులస్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసిన సిరిసిల్ల పట్టణానికి చెందిన బత్తుల శ్రీనివాస్ వెంటనే తను చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకొని పద్మశాలి సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి. కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించిన సదరు వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, జాతీయ పద్మశాలి సంఘం నాయకుడు పంతకాని శ్రీనివాస్ నేత పోలీస్ శాఖ వారికి విజ్ఞప్తి చేశారు.



# 6వ వార్డుపై ఎందుకీ నిర్లక్ష్యం?

## -- కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి

బెల్లంపల్లి సెప్టెంబర్ 30 విజన్ ఆంధ్ర: బెల్లంపల్లి పట్టణంలోని 6వ వార్డులో అభివృద్ధి పనులు చేపట్టడంలో అధికారులు, పాలకవర్గం నిర్లక్ష్యం వహిస్తున్నారని బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి ఆరోపించారు. ఎమ్మెల్యే, ఎంపీ, మున్సిపల్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకుంటూ ప్రభుత్వానికి అన్ని విధాలా సహకరిస్తున్నామని, క్రమం తప్పకుండా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ 6వ వార్డు అభివృద్ధిపై అధికారులు, పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. వార్డులో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో ప్రజలు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, వీధిలైట్లు, పారిశుద్ధ్యం తదితర సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. వార్డు సమస్యలను పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగిన స్పందన లేదని స్థానికులు పేర్కొన్నారు. తమ వార్డుపై వివక్ష చూపకుండా సమానంగా అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతున్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ స్పందించి 6వ వార్డులో పర్యటించి సమస్యలను పరిశీలించాలని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజల తరుపున విజ్ఞప్తి చేస్తున్నట్లు కౌన్సిలర్ సెల్ కష్ణవేణి తెలిపారు,

పట్టణం లోని అన్ని వార్డులలో నిధులు కేటాయించి పట్టణ అభివృద్ధికి మున్సిపల్ అధికారులు పాలకవర్గం సహకరించాలని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు



## ఆదిలాబాద్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం..

### రూ.15 లక్షలతో గాంధీ చౌక్ అభివృద్ధి



ఆదిలాబాద్ అర్బన్, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషా అధ్యక్షతన బుధవారం మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పట్టణంలోని పురాతన గాంధీ చౌక్‌లో మహాత్మా గాంధీ విగ్రహ ఏర్పాటు, అభివృద్ధి పనుల నిమిత్తం రూ.15 లక్షలు కేటాయించాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. అలాగే మున్సిపల్ పరిధిలోని 49 వార్డుల్లో ఉన్న మున్సిపల్, లీజు మరియు ప్రభుత్వ స్థలాలను గుర్తించి ప్రత్యేక మ్యాప్‌ను రూపొందించనున్నట్లు వెల్లడించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల పట్టణంలో వర్షపాతం 40 శాతం తక్కువగా నమోదైన దృష్ట్యా, ప్రజలు నీటిని పొదుపుగా వాడాలని మరియు ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జగదీష్ గౌడ్, మేనేజర్, ఆర్‌ఓ, అకౌంట్స్ ఆఫీసర్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# రెండు పంటలకు సాగునీరు అందించడమే నాలక్ష్యం

## -- జనవరిలో గండి రామారం లిఫ్ట్- 1 ప్రారంభం

## -- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబరు 30, (విజన్ ఆంధ్ర) : స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని గండి రామారం ఎత్తిపోతల పథకం లిఫ్ట్-1 పనులను జనవరిలో ప్రారంభించి రైతులకు రెండో పంటకు సాగునీరు అందించడమే నాలక్ష్యమని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామ శివారులో జరుగుతున్న లిఫ్ట్-1 పంపుహౌస్ నిర్మాణ పనులను నీటిపారుదల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.104 కోట్లతో చేపట్టిన గండి రామారం ఎత్తిపోతల పథకంలో మూడు లిఫ్టులు ఉన్నాయని తెలిపారు. గతంలో లిఫ్ట్-2 పనులు పూర్తి చేసినప్పటికీ, చిల్పూర్, వేలేరు మండలాల రైతులకు ఉపయోగపడే లిఫ్ట్-1, లిఫ్ట్-3 పనులు నిర్లక్ష్యానికి గురయ్యాయని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత లిఫ్ట్-1 పనులను అధికారులు, కాంట్రాక్టర్లతో నిరంతరం సమీక్షిస్తూ వేగవంతం చేస్తున్నానని, ప్రస్తుతం పనులు సుమారు 70 శాతం పూర్తయ్యాయని తెలిపారు. పంపుహౌస్‌కు సంబంధించిన సివిల్, మోటార్లు, ఎలక్ట్రికల్, మెకానికల్ పనులను నెల రోజుల్లో పూర్తి చేయాలని, నవంబర్ చివరి నాటికి పైప్‌లైన్ పనులు పూర్తిచేసి, డిసెంబర్‌లో ట్రయల్ రన్ నిర్వహించి, జనవరిలో ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.



పంపుహౌస్ వద్ద సబ్‌స్టేషన్ నిర్మాణం విషయంలో సంబంధిత శాఖల మధ్య స్పష్టత లేకపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో సమస్యలను పరిష్కరించుకుని పనులను వేగవంతం చేయాలని సూచించారు. రైతుల కోసం చేపడుతున్న కాలువలు, పైప్‌లైన్లు, విద్యుత్ పనులకు రైతులు, ప్రజలు రాజకీయాలకు అతీతంగా సహకరించాలని కోరారు. 2002లో ఉమ్మడి రాష్ట్రంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో దేవాదుల ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించానని కడియం శ్రీహరి తెలిపారు. నాడు ప్రారంభించిన దేవాదుల ప్రాజెక్టు ద్వారా నేడు వేలాది ఎకరాలకు సాగునీరు అందడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి రెండు పంటలకు సాగునీరు అందించాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు. గండి రామారం లిఫ్ట్-1 పరిధిలో సాగునీరు అందని గ్రామాలకు గౌరవెల్లి వరద కాలువ ద్వారా నీరు అందించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను కోరారు. త్వరలో గౌరవెల్లి రిజర్వాయర్ పరిధి అధికారులతో సమావేశం నిర్వహించి ఈ అంశంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు నియోజకవర్గ రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ సీఈ సుధీర్, ఎస్ఈ సీతారాం, ఈఈ ప్రవీణ్, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కాంట్రాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బీఐ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ లో 'స్వచ్ఛత హీ సేవా' కార్యక్రమం




ఆదిలాబాద్ అర్బన్, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ ప్రాథమిక పాఠశాలలో ఎస్బీఐ ఆదిలాబాద్ రీజినల్ కార్యాలయం ఆధ్వర్యంలో 'స్వచ్ఛత హీ సేవా' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్బీఐ రీజినల్ హెచ్ఆర్ మేనేజర్ బాలకృష్ణ విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, తడి-పొడి చెత్త వేర్వేరుగా వేయడం, ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించారు. ఎల్‌డీఎం ఉత్పల్ కుమార్ ధాం మాట్లాడుతూ చిన్ననాటి నుంచే మంచి అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు. ఫైనాన్షియల్ లిటరసీ కౌన్సిలర్ కమలాకర్ ఆటపాటల ద్వారా వ్యర్థాల నిర్వహణను వివరించారు. అనంతరం "నా చెత్త - నా బాధ్యత" అంటూ విద్యార్థులతో పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మనోరమ, ఉపాధ్యాయులు, ఎస్బీఐ సిబ్బంది పాల్గొన్నారు.

## మంతెన జగన్మోహన్ రావు సమక్షంలో చేరిన బిఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30,(విజన్ ఆంధ్ర ) మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం ధర్మరావుపేట కు చెందిన భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఉపసర్పంచ్ నక్క చంద్రమౌళి మంచిర్యాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంతెన జగన్మోహన్ రావు సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా నక్క చంద్రమౌళి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ని రానున్న రోజుల్లో నియోజకవర్గంలో మరింత బలోపేతం చేసేందుకు మంతెన జగన్మోహన్ రావు సారథ్యంలో పనిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ యంపిపి గడ్డం శ్రీనివాస్, మాజీ వైస్ యంపిపి ఆకుల రాజేందర్, సీనియర్ నాయకులు చీటి సత్యంరావు, మాజీ యంపిటిసి ముత్తె రాజన్న, మాజీ సర్పంచ్ అంబటిపెల్లి రవీందర్,యస్ సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు కమలాకర్, కార్యదర్శులు దమ్మ సునీల్,జాడి ప్రేంసాగర్, మాజీ పి ఏ సి ఎస్ డైరెక్టర్ నెల్కి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ అభివృద్ధికి రూ. 100 కోట్లు కేటాయించాలి: కలెక్టరేట్ ఎదుట సీపీఎం ధర్నా

ఆదిలాబాద్ అర్బన్, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి అభివృద్ధికోసం రూ. 100 కోట్లు కేటాయించాలని, అగ్నిప్రమాదంలో మృతిచెందిన చిన్నారుల కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ చిత్రుకు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే రిమ్స్‌లో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే అగ్నిప్రమాదం జరిగి ఐదుగురు చిన్నారులు మృతి చెందారని, ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో కనీసం దగ్గు మందు కూడా దొరకని పరిస్థితి ఉందన్నారు.

రిమ్స్‌లో లిఫ్టులు పనిచేయకపోవడం, జనరేటర్లు, ఆక్సిజన్ ప్లాంట్, ప్లేట్‌లెట్స్ మిషన్లు మొరాయించడం వంటి సమస్యలను ప్రస్తావించారు. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, నర్సింగ్ ఆఫీసర్లు సహా వందలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయని, క్రిటికల్ కేర్ ప్రారంభించినా సిబ్బందిని




నియమించలేదని మండిపడ్డారు. పేదలకు ఉచిత వైద్యం అందాల్సిన రిమ్స్‌లో ఇన్ని కొరతలు వేధిస్తుంటే చికిత్స ఎలా అందుతుందని ప్రశ్నించారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొజ్జ ఆశన్న, జిల్లా కమిటీ సభ్యులు ఆర్. మంజుల, ఎన్. స్వామి, నాయకులు కొమరం భీంరావు, సాకారం, రామన్న, ఆరిఫా బేగం, రాధ, గంగాసాగర్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన శ్రీధర్ రావు

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబరు 30, (విజన్ ఆంధ్ర) : చిల్పూరు మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన మోతె వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే గ్రామానికి చెందిన మారబోయిన రాజకుమార్ కాలు ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులను గమనించిన శ్రీధర్ రావు వెంటనే వెంకటయ్య కుటుంబ సభ్యులకు మరియు రాజ్ కుమార్ కు ఇద్దరికి ఐదువేల చొప్పున పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ సాటి మనిషికి సహాయం చేయడంలోని ఆనందం మరెందులోను ఉండదని అన్నారు.



ఈ కార్యక్రమంలో చిల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ర నాగరాజు గౌడ్, నేతలు బాలరాజు, ఎనగందుల నర్సింహ్మ రెడ్డి, గడ్డమీద సురేష్, గనగోని రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి సెప్టెంబర్ 30 విజన్ ఆంధ్ర : సాధారణంగా సాగుచేసే వరి పత్తి మొక్కజొన్న కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కిసాన్ మేళా కార్యక్రమానికి సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, కృషి విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు మహేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రత్నం సుకుమారి, రామగిరి బానేష్, అక్కల వెంకటేశ్వర్లు, దుర్గం లక్ష్మీనారాయణ, మహేష్ ప్రసాద్ తివారి, ఆత్మ చైర్మన్ లు ఆర్. సత్తయ్య, ఓడేటి హనుమంతు, సింగతి మురళి, రఘునందన్ రెడ్డి లతో కలిసి హాజరై స్టాళ్లను పరిశీలించి, మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వరి, పత్తి పంటలతో పాటు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండి అధిక లాభాలను అందించే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు. ఫర్టిలైజర్స్, సేంద్రియ వ్యవసాయం, పామాయిల్ సాగు, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థలు, మత్స్యశాఖకు సంబంధించిన ఉత్పత్తులు, వ్యవసాయానికి ఉపయోగపడే ఎలక్ట్రానిక్ వాహనాలు రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. సాంకేతికతతో రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించాలని, ఆధునిక వ్యవసాయ సాంకేతికతను



వినియోగించుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకుని, ఉత్పాదకతను పెంచుకోవచ్చని రైతులకు సూచించారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్ పరిస్థితులు, పంటలకు లభించే ధరలు, సాగు వ్యయం, నీటి లభ్యత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని అధిక లాభాలను అందించే పంటలను ఎంచుకోవాలని తెలిపారు. ఆయిల్ పామ్, పందిరి సాగు, పండ్ల సాగు వంటి పంటలపై దృష్టి సారించేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకంలో అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మత్స్యశాఖ ఆధ్వర్యంలో మత్స్యకారుల కొరకు చేప పిల్లలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిందని తెలిపారు. ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని సాగు ప్రణాళిక పకడ్బందీగా చేసుకోవాలని, నానో యూరియా, నానో డి ఎ పి వినియోగం వలన కలిగే లాభాలను రైతులకు వివరించాలని తెలిపారు. రైతుల కొరకు జిల్లాలోని లక్షెట్టిపేటలో విత్తన శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులు తెలుసుకోవాలని తెలిపారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న రాయితీ, సహకారాన్ని రైతులకు వివరించి పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆరోగ్యమైన పంట ఉత్పాదకత పెంపొందించేలా అధికారులు, స్వయం సహాయక సంఘాల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

సిర్పూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువులను తయారు చేసుకోవాలని, ప్రజలకు ఆరోగ్యకరమైన, సహజసిద్ధమైన పంట ఉత్పత్తులను అందించేలా కృషి చేయాలని తెలిపారు. వరి, మొక్క, పత్తి వంటి సాధారణ పంటలే కాకుండా ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కల్పిస్తున్న అవకాశాలపై రైతులు చైతన్యవంతులు కావాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, అధికారులు అందిస్తున్న పంట మెలకువలు, సూచనలను పాటిస్తూ తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ పంట దిగుబడి సాధించి, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా రైతులు ముందుకు రావాలని తెలిపారు. అనంతరం జిల్లాలో ఉత్తమంగా వ్యవసాయం చేస్తున్న రైతులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, వివిధ సంస్థల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమానికి వయోవృద్ధులు హాజరుకావాలి -జిల్లా సంక్షేమ అధికారి జి. మల్లేశ్వరి



భూపాలపల్లి సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర ) కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమానికి జిల్లాలోని వయోవృద్ధులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి జి. మల్లేశ్వరి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఐఏఎస్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని ఆమె తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమం, రక్షణపై అవగాహన కల్పించడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన అంశాలపై కార్యక్రమంలో చర్చించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు.

## ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ సభ్యుడిగా ఆడప సమ్మయ్య



మహాదేవపూర్ సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర) : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా కాళేశ్వరం గ్రామానికి చెందిన ఆడప సమ్మయ్య మరోసారి ఎన్నికయ్యారు. 2026--2029 కాలానికి నిర్వహించిన ఎన్నికల్లో ఆయన మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా అవకాశం దక్కించుకున్నారు. గతంలో 2023--2026 కాలానికి కూడా మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా కొనసాగిన ఆడప సమ్మయ్యకు, తాజాగా 2026--2029 కాలానికి రెండోసారి సభ్యుడిగా అవకాశం రావడం విశేషం. వరుసగా రెండోసారి జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీలో సభ్యుడిగా ఎన్నిక కావడంపై కాళేశ్వరం గ్రామస్థులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ హామీలు అమలు చేయాలి-ఎంసీపీఐయూ డిమాండ్




బెల్లంపల్లి సెప్టెంబర్ 30 విజన్ ఆంధ్ర: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఎంసీపీఐయూ నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ రాజలింగుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరిట వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల్లో భాగంగా వృద్ధులు, వితంతువుల పెన్షన్లను రూ.4 వేలకు, వికలాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచాలని కోరారు. మహిళలకు నెలకు రూ.2,500, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. 60 గజాల ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న పేదలకు పట్టాలు ఇవ్వడంతో పాటు డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించాలని, భూమిలేని పేదలకు భూములు పంపిణీ చేయాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేయాలని, ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

కార్యక్రమంలో ఆరెపల్లి రమేష్, దుర్గం లక్ష్మి, కంపల్లి రాధా, తొగరి రాహుల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో 9 బ్యాటరీల చోరీ

- రూ.85,500 విలువైన బ్యాటరీలు స్వాధీనం.. ముగ్గురు అరెస్ట్



నార్నూర్, సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర ): వ్యవసాయ మార్కెట్ యార్డులో పార్క్ చేసిన వాహనాల నుంచి బ్యాటరీలను చోరీ చేసిన ముగ్గురు నిందితులను నార్నూర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.85,500 విలువైన తొమ్మిది బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు సీఐ అంజమ్మ తెలిపారు.

ఈ నెల 24వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 25వ తేదీ ఉదయం 7 గంటల మధ్య మార్కెట్ యార్డులో నిలిపి ఉంచిన వాహనాలతోపాటు సమీపంలోని వాహనాల నుంచి బ్యాటరీలను అపహరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు క్రైం నంబర్ 117/2026, సెక్షన్ 305(బి) బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో గుండాల గొండగూడకు చెందిన మెస్రం నితిన్ (22), కొట్నక్ చిత్రు అలియాస్ సీతారాం (24), సలాం గజపత్‌రావు అలియాస్ గజ్జు (23)లను గుర్తించి అరెస్టు చేశారు. వారి నుంచి చోరీకి గురైన తొమ్మిది బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై శ్రీ సాయి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

# చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించాలి

- చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించాలి.
- గతంలో ప్రారంభించి పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి
- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో ఇప్పటికే నివసిస్తున్న పేద కుటుంబాలను భయభ్రాంతులకు గురిచేయడం, ఇబ్బంది పెట్టడం దుర్మార్గమైన చర్య
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

భూపాలపల్లి సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర ) పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఎన్నో ఏళ్లుగా చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపెట్టకుండా దుకాణాలను తొలగించడం చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...అభివృద్ధి కార్యక్రమాలకు ఎవరూ వ్యతిరేకం కాదని, అయితే అభివృద్ధి పేరుతో పేద చిరు వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీయడం సరికాదని అన్నారు. రోడ్డు విస్తరణ చేపట్టే ముందు వారికి తగినంత సమయం ఇచ్చి, ప్రత్యామ్నాయ స్థలాలు లేదా జీవనోపాధికి అనుకూలమైన ఏర్పాట్లు చేసిన తర్వాతే తొలగింపు చర్యలు చేపట్టి ఉంటే బాగుండేదని పేర్కొన్నారు. కూరగాయలు, పండ్లు, చికెన్ సెంటర్లు, టీ స్టాల్స్, సెలూన్లు తదితర చిన్న వ్యాపారాలపై ఆధారపడి అనేక కుటుంబాలు జీవిస్తున్నాయని, వారి పరిస్థితిని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం మానవతా దృక్పథంతో పరిశీలించాలని కోరారు. ఇప్పటికైనా బాధిత చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలు కల్పించి, వారి జీవనోపాధికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో భూపాలపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా టెండర్లు పిలిచి ప్రారంభించిన అనేక అభివృద్ధి



పనులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు అవుతున్నా గతంలో ప్రారంభమైన అభివృద్ధి పనులను ఎందుకు నిలిపివేశారో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.

ఎన్నికల సమయంలో పనులు చేస్తున్నట్లు చూపించి, ఎన్నికల అనంతరం వాటిని పెండింగ్‌లో పెట్టడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, సంబంధిత మంత్రి, స్థానిక ప్రజా ప్రతినిధులు భూపాలపల్లి పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అభివృద్ధి కార్యక్రమాలు అందరికీ మేలు చేసే విధంగా ఉండాలి తప్ప, కొంతమంది పేదలను ఇబ్బందులకు గురిచేసే విధంగా ఉండకూడదని అన్నారు.

గతంలో కేసీఆర్ ప్రభుత్వం హయాంలో భూపాలపల్లి పట్టణంలోని పేదల కోసం సుమారు 1,000 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించినట్లు తెలిపారు. అందులో సుమారు 500 ఇళ్లను తమ హయాంలోనే పేద కుటుంబాలకు అందించామని చెప్పారు.

ఇళ్లను పొంది నాలుగేళ్లుగా అక్కడే నివాసం ఉంటున్న కుటుంబాలను ఇప్పుడు మళ్లీ విచారణ పేరుతో భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని అన్నారు. ఉదయం వ్యవసాయ కూలీలుగా, ఇతర వృత్తుల్లో పనిచేయడానికి వెళ్లే సమయంలో ఇళ్లకు తాళాలు వేసి ఉంటే, మమ్మల్ని కలవకపోతే మీ ఇల్లు పోతుంది అంటూ కొంతమంది భయపెడుతున్నారని తెలిపారు.

ఇలాంటి పరిస్థితులపై ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం వెంటనే దృష్టి సారించాలని కోరారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో ఇప్పటికే నివసిస్తున్న పేద కుటుంబాలను అనవసరంగా ఇబ్బందులకు గురిచేయకుండా వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పేదల ఇళ్లను ఆసరాగా చేసుకుని మధ్యవర్తులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. పేదలకు ప్రభుత్వం అండగా ఉండాలి, భయపెట్టే పరిస్థితులుసృష్టించకూడదుప్రజల జీవనోపాధిని కాపాడుతూ, అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలి. ప్రజలను ఇబ్బంది పెట్టే చర్యలను తక్షణమే నిలిపివేయాలి అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

# వయోవృద్ధుల సంక్షేమం, హక్కుల పరిరక్షణే ధ్యేయం:

## అదనపు కలెక్టర్ (ఎల్‌బి) మధుసూదన్ నాయక్




మహబూబ్‌నగర్: 30 సెప్టెంబర్, 2026 ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వాకథాన్.
స్టేడియం గ్రౌండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ
వయోవృద్ధుల సంక్షేమం, ఆరోగ్యం, ఆత్మగౌరవం మరియు వారి హక్కులపై సమాజంలో అవగాహన కల్పించడమే లక్ష్యంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం (అక్టోబర్ 1) పురస్కరించుకుని ఈరోజు భారీ వాకథాన్ (ర్యాలీ) నిర్వహించారు.
స్థానిక స్టేడియం గ్రౌండ్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుండి ప్రారంభమైన ఈ వాకథాన్ బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తా వరకు ఉత్సాహపూరిత వాతావరణంలో సాగింది. అక్కడ "వృద్ధులు సమాజ హితకులు, వారిని గౌరవించాలి" అని ప్రమాణం చేయించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో వయోవృద్ధుల పాత్ర అపారమైనదని, వారి అనుభవం రాబోయే తరాలకు మార్గదర్శకమని అన్నారు. వయోవృద్ధులకు సమాజంలో తగిన గౌరవం, భద్రత, మరియు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలను, చట్టపరమైన హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు, వయో వృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, సీనియర్ సిటిజన్ ఫోరం ఉపాధ్యక్షుడు ఎ.రాజసింహుడు, కార్యదర్శి నాగభూషణం, కోటేశ్వర రెడ్డి, టి.బుచ్చన్న, నాగేంద్ర స్వామి, బాలయ్య,
జిల్లా శాఖల అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, సీనియర్ సిటిజన్లు, యువకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# గట్లనర్సింగాపూర్‌లో RAWEP విద్యార్థుల ఆధ్వర్యంలో PRA కార్యక్రమం

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో శ్రీ రాజేశ్వర యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు చెందిన తుది సంవత్సరం వ్యవసాయ విద్యార్థులు గ్రామ అనుబంధ కార్యక్రమం RAWEP కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాల్గొనే గ్రామీణ మదింపు విధానం ద్వారా గ్రామంలోని సామాజిక, వ్యవసాయ, ఆర్థిక పరిస్థితులు, అందుబాటులో ఉన్న వనరులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, జీవన విధానం, వ్యవసాయ కార్యకలాపాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడంలో PRA విధానం ప్రాధాన్యతను రైతులకు వివరించారు.
కార్యక్రమానికి హాజరైన డీన్ డా. జి. భూపాల్ రాజ్, డా. బి. శ్రీను, డా. జి. భార్గవి, సర్పంచ్ బి. అజయ్ కుమార్, ఉపసర్పంచ్



శ్రీను, వార్డు సభ్యులు,-రాజూ ఎన్. సంతోష్ తదితరులు విద్యార్థులకు పలు సూచనలు, మార్గదర్శకత్వం అందించారు. గ్రామ రైతులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ రైతులకు -రాబెజూ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# పత్తి కొనుగోళ్లపై నిర్లక్ష్యం తగదు

## - మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ అర్బన్, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి జోగు రామన్న విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు కష్టపడి పండించిన పంటల కొనుగోళ్లపై కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే హాజరుకాకపోవడం రైతు సమస్యలపై వారి చిత్తశుద్ధిని ప్రశ్నిస్తోందన్నారు. ప్రైవేట్ కొనుగోళ్లు 12వ తేదీ నుంచి, సీసీఐ కొనుగోళ్లు 25వ తేదీ నుంచి ప్రారంభమవడం వల్ల రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని, ఒకేసారి కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
కిసాన్ కపాస్ యాప్ సమస్యలు, స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో మాయిశ్చర్, తాగునీరు, విద్యుత్ వంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్నినో




ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఏ సమస్య వచ్చినా బీఆర్ఎస్ పార్టీ తరఫున పోరాడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గంధ్రత్ రమేష్, మెట్టు ప్రసాద్, ఛందల రాజన్న, కుమ్రా రాజు, బట్టు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చేతిలో సమాచార హక్కు.. ప్రశ్నించే శక్తికి పదును

## అక్టోబర్ 7న రవీంద్రభారతిలో ఆర్టీఐ సాధన కమిటీ అవగాహన సదస్సు

బెల్లంపల్లి, సెప్టెంబర్ 30 విజన్ ఆంధ్ర: సమాచార హక్కు చట్టంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, తమ హక్కులను చట్టబద్ధంగా సద్వినియోగం చేసుకునేలా చైతన్యపరిచేందుకు అక్టోబర్ 7న హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆర్టీఐ సాధన కమిటీ ఆవిర్భావ దినోత్సవ అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆదేశాల మేరకు తాండూర్, బెల్లంపల్లి తహసీల్దార్ కృష్ణ సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా రాష్ట్ర కో-కన్వీనర్ గడప కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లపు రాజు ప్రకాష్ పటేల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ శాఖల నుంచి సమాచారం పొందే విధానం, ఆర్టీఐ దరఖాస్తు ప్రక్రియ, ప్రజల హక్కులపై సదస్సులో అవగాహన కల్పిస్తామని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పురెళ్ల శ్రీనివాస్, నస్పూర్ జనరల్ సెక్రటరీ తునికి శ్రీనివాస్‌రాజు, జిల్లా కోఆర్డినేటర్ పార్వతి అజయ్, తాండూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంపెల్లి చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు చింతల సంతోష్, డిప్యూటీ ప్రెసిడెంట్ తోగరి సతీష్, అనిల్, పప్పుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలపై రేగొండబిజెపి ఆధ్వర్యంలోనిరసన..

భూపాలపల్లి జిల్లా, రేగొండ, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర ) తెలంగాణలో విద్యుత్ కోతలను నిరసిస్తూ బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలో భాగంగా. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు ఇచ్చిన పిలుపు మేరకు రేగొండ మండల కేంద్రంలో ఉన్న సబ్ స్టేషన్ ముందు బిజెపి మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి మరియు బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి పాపయ్య హాజరై వారు మాట్లాడుతూ - వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని,రైతులకు జరుగుతున్న విద్యుత్ కోతలను వెంటనే నిలిపివేయాలని,
పంటలకు సాగునీరు అందేలా విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.విద్యుత్ సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి గ్రామీణ ప్రాంతాల్లో సరఫరాను పర్యవేక్షించాలని అన్నారు.
విద్యుత్ కోతల కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వర్షాభావ పరిస్థితులు, అనుకూలించక రైతులు ఇబ్బంది పడుతున్నారని



వేసిన వరి నాట్లను కాపాడుకోవడానికి నాన తంటలు పడవలసిన పరిస్థితి వస్తుందని ఆరోపించారు.
విద్యుత్ సరఫరాలో అంతరాయాల వల్ల పంటలకు నీరు పెట్టలేక రైతులు నష్టపోతున్నారని అరాకొర కరెంటుతో ఇచ్చే త్రీఫేస్ సక్రమంగా ఇయ్యక మోటర్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .
వ్యవసాయ విద్యుత్ విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. విద్యుత్ కోతలు కొనసాగితే మరింత విస్తృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.
అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని,
ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి ప్రసాద్ రావు,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పొల్సాని తిరుపతి రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, జిల్లా నాయకులు కాంతాల నారాయణరెడ్డి, ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి తూర్పటి మల్లేష్, దయ్యాల కిరణ్, మండల ఉపాధ్యక్షులు గాండ్ల రమేష్, కోశాధికారి, పింగళి రవీందర్ రెడ్డి, మండల నాయకులు కూరాకుల మల్లయ్య ,బిజెవైయం జిల్లా నాయకులు మాత శంకర్,శివరాజు,సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి,బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 2 న జర్నలిస్టుల ఆందోళన కార్యక్రమం జయప్రదం చేయాలి

## టియుడబ్ల్యుజె మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 01: జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 2న నిర్వహించే తలపెట్టిన ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు పిలుపునిచ్చారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం ఉదయం 10 గంటలకు కే బి హెచ్ బి కాలనీ మెయిన్ రోడ్ లోని గాంధీ విగ్రహం వద్ద శాంతియుత ఆందోళన నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజా పాలన మొదలై మూడేళ్ళు గడుస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడం ఆందోళనకరమన్నారు. గడిచిన మూడేళ్ల కాలంలో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం చర్యలు తీసుకోకపోవడం అత్యంత విచారకరమని పేర్కొన్నారు. గతంలో ఉన్న హెల్త్ స్కీం లను పునరుద్ధరించాలని టీయూడబ్ల్యూజే మొదటి నుంచి విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. ఉద్యోగులతో సమానంగా ఆరోగ్య భద్రత కల్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రకటనకే పరిమితమైనయని తెలిపారు. జర్నలిస్టు కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం జర్నలిస్టులు ఆందోళన బాట పట్టక తప్పని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. అదేవిధంగా ఇల్లు, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆరోపించారు. వేతన బోర్డు, జర్నలిస్టుల రక్షణ చట్టాలను ఏర్పాటు చేయాలన్న తదితర డిమాండ్లతో ఈ ఆందోళన కార్యక్రమాన్ని చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. జిల్లా పరిధిలోని కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి నియోజకవర్గలకు చెందిన జర్నలిస్టులు ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కొలం పీవీటీజీ గ్రామంలో పీవో పర్యటన

## – తాగునీరు సోలార్ విద్యుత్‌పై ఆరా.. మునగ సాగుకు ప్రోత్సాహం

గాదిగూడ,సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర ): పీవీటీజీ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఐటీడీఏ పీవో మంద మకరందు తెలిపారు. గాదిగూడ మండలం ధాబా– బి గ్రామపంచాయతీ పరిధిలోని లొద్దిగూడ కొలం పీవీటీజీ గ్రామాన్ని బుధవారం ఆయన సందర్శించారు. గ్రామస్థులతో సమావేశమై సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఆర్వో ప్లాంట్ ఏర్పాటు, నిర్వహణ అంశాలను పరిశీలించారు. సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించే అవకాశాలపై అధికారులతో చర్చించారు. గ్రామ పరిసరాల్లో మునగ చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించి పోషకాహారంతో పాటు అదనపు ఆదాయం పొందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

**విద్యపై ప్రత్యేక దృష్టి**

గిరిజన పిల్లల విద్యపై పీవో ఆరా తీశారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, బోధన, వసతులపై గ్రామస్థులతో చర్చించారు. తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని సూచించారు. విద్య ద్వారానే మెరుగైన భవిష్యత్తు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.గ్రామస్థులు వెల్లడించిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ హౌసింగ్, ఏఈ హౌసింగ్, పంచాయతీ కార్యదర్శి, ఎంఆర్‌ఓ తదితరులు పాల్గొన్నారు.

**ఆశ్రమ పాఠశాల, పీహెచ్‌సీ తనిఖీ**

అనంతరం గాదిగూడ ఆశ్రమ పాఠశాలను పీవో సందర్శించారు.



విద్యార్థులకు అందుతున్న విద్య, భోజనం, వసతి, పారిశుద్ధ్య సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసు కున్నారు. నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు.గాదిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా సందర్శించి వైద్య సేవలు, మందుల లభ్యత, సిబ్బంది పనితీరు, రోగుల వివరాలను పరిశీలించారు. మారుమూల గిరిజన గ్రామాల ప్రజలకు వైద్య సేవలు సకాలంలో అందేలా సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి విద్య, వైద్యం, తాగునీరు, విద్యుత్, మౌలిక వసతులు, జీవనోపాధి రంగాల్లో సమన్వయంతో పనిచేయాలని పీవో సూచించారు.

# టేబుల్ అజెండాపై బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఫైర్!

- ప్రతినెలా జనరల్ ఫండ్ బిల్లులు టేబుల్ అజెండాలోనే పెడతారా?
- ఇళ్లు కట్టుకుంటే అక్రమ కట్టడాలంటారా?.. అనుమతులివ్వాలని డిమాండ్
- దుకాణాలు కోల్పోయిన వారికి స్థలాలేవి?.. రూ.3 లక్షల నిధులు ఎక్కడ...

బెల్లంపల్లి, సెప్టెంబర్ 30 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మున్సిపల్ సాధారణ సమావేశం వాడీవేడిగా సాగింది. టేబుల్ అజెండాలో చేర్చిన అంశాలు, జనరల్ ఫండ్ బిల్లుల విషయంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సమావేశంలో రెండు అంశాలను మాత్రమే ఆమోదించినట్లు, మిగిలిన అంశాలకు తమ పార్టీ తరఫున అంగీకారం లేదని స్పష్టం చేశారు.

**ప్రతిదీ టేబుల్ అజెండాలోనేనా?**

జనరల్ ఫండ్‌కు సంబంధించిన బిల్లులను ప్రతినెలా టేబుల్ అజెండాలో పెట్టడంపై కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. టేబుల్ అజెండా పేరుతో బిల్లులను తీసుకొచ్చి నిధులను ఖర్చు చేసేందుకు పాలకవర్గం, మున్సిపల్ అధికారులు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ సమావేశంలోనూ ఏకంగా 12 అంశాలను టేబుల్ అజెండాలో పెట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

ముందుగానే అజెండాలో పొందుపరచకుండా చివరి నిమిషంలో టేబుల్ అజెండా పేరుతో అంశాలను తీసుకురావడం ఏమిటని నిలదీశారు. నిధుల వినియోగంలో పారదర్శకత ఉండాలని, ప్రతి బిల్లుకు సంబంధించిన పూర్తి వివరాలను ముందుగానే కౌన్సిలర్లకు అందించి చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఇల్లు కట్టుకుంటే కూల్చేస్తారా?**

బెల్లంపల్లి పట్టణంలో సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునే ప్రజలను



మున్సిపల్ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపించారు. నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాల్లో అక్రమ కట్టడాల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని అన్నారు. బెల్లంపల్లి 170–పీ పరిధిలో ఉందని, గతంలో జీవో 76 ద్వారా పట్టాలు మంజూరైన విషయాన్ని వారు గుర్తుచేశారు. పాత ఇళ్లను తొలగించి కొత్త ఇళ్లు నిర్మించుకునే వారిని సైతం నిర్మాణాలు కూల్చివేస్తామంటూ హెచ్చరించడం ఏమిటని ప్రశ్నించారు.

"ప్రజలు ఇళ్లు నిర్మించుకునేందుకు నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వాలి. అవసరమైన రుసుమును మున్సిపాలిటీకి చెల్లించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఫైళ్ల పేరుతో కార్యాలయాల చుట్టూ తిప్పుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయొద్దు. బెల్లంపల్లి అభివృద్ధికి మేము సహకరిస్తాం" అని కౌన్సిలర్లు కమిషనర్‌ను కోరారు.

**రూ.3 లక్షలు కేటాయించారు.. షాపులేవి?**

రోడ్డు విస్తరణలో దుకాణాలు కోల్పోయిన కుటుంబాల సమస్యను కూడా కౌన్సిలర్లు సమావేశంలో ప్రస్తావించారు. బాధితులకు ప్రత్యామ్నాయంగా షాపులు కేటాయిస్తామని గతంలో హామీ ఇచ్చారని, డెవలప్‌మెంట్ కింద గత ఏడాది అక్టోబర్‌లో రూ.3 లక్షలు కేటాయించినప్పటికీ ఇప్పటివరకు స్థలాలు కేటాయించలేదని ప్రశ్నించారు.

"దుకాణాలు కోల్పోయిన కుటుంబాలు ఏడాదిగా ఎదురుచూస్తున్నాయి. రూ.3 లక్షలు ఏ పనికి ఖర్చు చేశారు? ఆ నిధులు ఏమయ్యాయి? బాధితులకు షాపులు ఎప్పుడు కేటాయిస్తారు?" అంటూ అధికారులను నిలదీశారు.

రోడ్డు విస్తరణలో దుకాణాలు కోల్పోయి జీవనోపాధికి దూరమైన కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత మున్సిపాలిటీపై ఉందన్నారు. అయితే ఈ అంశంపై అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వకపోవడంపై కౌన్సిలర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు.

**ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు**

మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత పాటించాలని బీఆర్ఎస్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. నిబంధనల పేరుతో ప్రజలను భయపెట్టకుండా, చట్టబద్ధంగా అవసరమైన అనుమతులు మంజూరు చేసి పట్టణ అభివృద్ధికి సహకరించాలని

కౌన్సిలర్లు కొయ్యడ ప్రసన్న, లక్కాకుల సౌజన్య, ఈట కమల, సల్ల కృష్ణవేణి, కాంపెల్లి రాజం, తిరుమల వాసు ధరావత్, దొంగల రాజకుమార్, అసాది మధు,బత్తుల అనిత, ఎస్.కె. సిమ్రాన్, తాండ్ర స్రవంతి, బండారి స్రవంతి లు కోరారు.




## సిద్ధార్థ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 01: కూకట్ పల్లి లోని సిద్దార్ధ కళాశాల గ్రాడ్యుయేషన్ డే, ఫ్రెషేర్స్ పార్టీ వేడుకలు బుధవారం అశోక గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్య ప్రదర్శనలు ప్రతి ఒక్కరుని ఎంతగానో అల్లరించాయి. వేడుకలకు ముఖ్య అతిధిగా కూకట్ పల్లి డిసిపి రితిరాజ్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు విద్యార్థులు విద్యతో పాటుగా క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ అన్ని రంగాల్లో రణించాలన్నారు. అనంతర కళాశాల నిర్వాహకులు, సిబ్బందితో కలిసి గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు శుభాకాంక్షలు, ఫ్రెషర్ విద్యార్థుల కు స్వాగతం పలికారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గొట్టిముక్కల పెద్దభాస్కర్ రావు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ : నూతనంగా ఎన్నికైన రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ ఎస్. రవికుమార్‌తో పాటు మేనేజింగ్ కమిటీ సభ్యులు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా నూతనంగా ఎన్నికైన చైర్మన్ ఎస్. రవికుమార్, మేనేజింగ్ కమిటీ సభ్యులను అభినందించారు. రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా ఇప్పటికే నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, ప్రజలకు అవసరమైన మరిన్ని సేవలను అందించాలని ఆమె సూచించారు.

# విద్యుత్ ఏఈ గారు... మీరెక్కడ

- వినతిపత్రం ఇచ్చి ఐదు నెలలు గడిచిన పని శూన్యం
- రాందాస్ గూడ గ్రామస్తుల ఆవేదన

చిలిపిచేడ్ సెప్టెంబర్ 30 విజన్ ఆంధ్ర : చిలిపిచేడ్ మండల పరిధిలోని రాందాస్ గూడ గ్రామంలోని కొత్తకాలని నాల్గవ వార్డ్ లో పురాతనమైన కరెంట్ స్తంభం రోజురోజుకూ క్షీణిస్తూ స్తంభంలోని రాడ్ తేలడంతో గత ఐదు నెలల క్రితం గ్రామ సభలో మాట్లాడి గ్రామ పంచాయతీ లెటర్ పాడ్ పై రాసి ఆ స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభం ఏర్పాటు చేయాలని మండల విద్యుత్ ఏఈ రాకేష్ కి గ్రామ సర్పంచ్ గౌరీ శ్రీధర్ రెడ్డి ఉప సర్పంచ్ మధుసూదన్ వార్డు మెంబర్లు గ్రామస్తులు అంతా కలిసి పంచాయతీ కార్యాలయంలో వినతి పత్రం అందజేయగా దానికి విద్యుత్ ఏఈ రాకేష్ త్వరలో నూతన స్తంభాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. కానీ వినతి పత్రం అందజేసి ఐదు నెలలు గడిచిన విద్యుత్ ఏఈ కనీసం ఐదు నెలలుగా గ్రామంలోకి రాలేదు పనిని ప్రారంభించలేదని, స్తంభం మరింత క్షీణించడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని భయం భయంగా ఉండాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై రాందాస్ గూడ గ్రామ నాలుగో వార్డ్ మెంబర్ వినతిపత్రం ఇచ్చిన నెల రోజుల తర్వాత ఏఈ రాకేష్ ని కలిసి అడగగా స్తంభాలు లేవని చెప్పారని కానీ ప్రస్తుతం సబ్ స్టేషన్ లోకి స్తంభాలు వచ్చి కూడా నెలరోజులు అవుతుందని అయినా రాంబస్ కూడా గ్రామం విషయాన్ని ఏఈ మర్చిపోయారని ప్రమాదం సంబంధించిన తర్వాత స్పందించిన ఏమీ లాభం ఉండదని నాల్గవవార్డ్ మెంబర్ నూలి బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు.



### విద్యుత్ ఏఈ రాకేష్ వివరణ:

ఇట్టి విషయంపై విద్యుత్ రాకేష్ ని మా ప్రతినిధి ఫోన్లో సంప్రదించగా వినతి పత్రం ఇచ్చిన మాట వాస్తవమే అప్పట్లో స్తంభాలు లేని కారణంగా పని కొంచెం డీలా జరిగింది. ప్రస్తుతం స్తంభాలు ఉన్నాయి కానీ రాందాస్ గూడ గ్రామంలో కాంట్రాక్టర్‌కి ఈ పంట కోత కాలం ముగిసిన తర్వాత మూడు నుండి నాలుగు ట్రాన్స్ఫార్మర్లు వాటికి స్తంభాలు వేసే పని ఉన్న కారణంగా ఆ సమయంలోనే ఈ పనిని పూర్తి చేస్తామని ఈ ఒక్క స్తంభాన్ని చేయడానికి కాంట్రాక్టర్ కి లేబర్ కూడా అన్ని విధాల సహకరించడానికి వీలుపడడం లేదని పంటలు కోయగాని వీలైనంత తొందరగా నూతన స్తంభాన్ని వేయిస్తానని తెలిపారు.

## శ్రీ లక్ష్మి గణపతి ఓంకారేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30,(విజన్ ఆంధ్ర ) మంచిర్యాల పట్టణంలోని హమాలీవాడ లోగల శ్రీ లక్ష్మి గణపతి ఓంకారేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం సంఖష్ట హర చతుర్థి పురస్కరించుకొని పట్టణంకు చెందిన దామోదర్ లాల్ బంగ్ ప్రభ బంగ్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ప్రతి నెల సంకష్ట హర చతుర్తికి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయంలోని లక్ష్మి గణపతి ని పూజిస్తారని ఆలయ కమిటీ చైర్మన్ నల్లూరి మల్లయ్య, వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు రామ్ సత్తయ్య పేర్కొన్నారు.గత 23 ఏళ్లుగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఆలయానికి భక్తుల సంఖ్య పెరుగుతున్నారని అందుకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, అందుకు భక్తులు సహాయ సౌకర్యాలు అందించాలని కోరారు. ఆలయంలో లక్ష్మి గణపతి, మహా శివుడు, ఆంజనేయ స్వామి, నవగ్రహాలు, నాగేంద్ర స్వామి కొలువున్నారని తెలిపారు. ప్రతి పండుగను ఆలయంలో ఎంతో భక్తి శ్రద్దలతో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడి ఆలయం దర్శిస్తే కోరిన కోర్కెలు తిరుతాయానేది భక్తుల ప్రగాఢ విశ్వాసం.సంకష్ట హర చతుర్థి కి అన్నదాన కార్యకమాన్ని చేపట్టిన దాతలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి గణపతి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారులపై కొనసాగుతున్న నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి:

## –జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ : జిల్లాలో జాతీయ రహదారుల పై కొనసాగుతున్న పనులను వేగంగా పూర్తి చేసి, రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, అవసరమైన భద్రతా చర్యలను తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు.

బుధవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశాన్ని లో ఎస్.పి. డి. జానకీతో కలిసి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లాలోని జాతీయ రహదారులు, ప్రధాన రహదారులపై రోడ్డు భద్రతా పరిస్థితులు, ప్రమాదాల నివారణకు చేపట్టిన చర్యలు, గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతిని జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.

ముఖ్యంగా జాతీయ రహదారులపై ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, బ్లాక్ స్పాట్ల వద్ద అవసరమైన రహదారి భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, అప్రోచ్ రోడ్లు, లైటింగ్, సైన్ బోర్డులు తదితర పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బాలానగర్ సమీపంలోని జాతీయ రహదారి పనుల్లో జాప్యం జరుగుతున్న అంశంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న అప్రోచ్ రోడ్ల పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, ఒక అప్రోచ్ రోడ్డును అక్టోబర్ నెలాఖరులోగా, మరో అప్రోచ్ రోడ్డును నవంబర్‌లోగా పూర్తి చేస్తామని అధికారులు తెలిపిన నేపథ్యంలో, పనులను వెంటనే చేపట్టి వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల జాప్యం వల్ల వాహనదారులకు, ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

రాజాపూర్, పోలేపల్లి సెజ్ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న రహదారి సంబంధిత పనులను పోలీస్, జాతీయ రహదారుల అధికారులు సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన చోట సాయిల్ వర్క్స్ తదితర పనులను కూడా పూర్తి చేయాలని ఆదేశించారు.

అంబటిపల్లి––దివిటిపల్లి, ఇతర బైపాస్ రోడ్ల వద్ద లైటింగ్, అలాగే పాలకొండ బై పాస్ రోడ్డులో లైట్లకు విద్యుత్ కనెక్షన్లకు సంబంధించిన పనులను వెంటనే పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రహదారులపై తగిన వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జడ్చర్ల––కల్వకుర్తి రహదారితో పాటు ఇతర ప్రాంతాల్లో రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాలను పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాల నివారణకు అవసరమైన చోట రోడ్ సేఫ్టీ చర్యలను గుర్తించి అమలు చేయాలని సూచించారు.

రోడ్డు భద్రతకు సంబంధించిన పనులకు నిర్ణయించిన గడువులను అధికారులు కచ్చితంగా పాటించాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, అదనపు ఎస్.పి ఎన్. బి రత్నం, మున్సిపాల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, జాతీయ రహదారుల శాఖ అధికారులు, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి



సిర్గాపూర్ విజన్ ఆంధ్ర -- సెప్టెంబర్ 30 : వార్షిక తనిఖీల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ బుధవారం సిర్గాపూర్ పోలీస్‌స్టేషన్, కంగ్టి సర్కిల్ కార్యాలయాలను తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఎస్పీ సూచించారు. సీసీటీఎన్ఎస్, టీఎస్-కాప్, ఈ-సాక్ష్య తదితర సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, నేరాల నియంత్రణకు బీట్ పెట్రోలింగ్, నిఘాను పెంచాలని ఆదేశించారు. సిర్గాపూర్ పోలీస్‌స్టేషన్, కంగ్టి సర్కిల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పనితీరు సంతృప్తికరంగా ఉందని ఎస్పీ అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి, సిర్గాపూర్ ఎస్ఐ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎక్సైజ్ సీఐ కి సన్మానం



ఆర్మూర్, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర ) : ఆర్మూర్ డివిజన్ పరిధిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎక్సైజ్ సీఐ రంజిత్ రావు ను బిజెపి నాయకులు అబ్బగోని అశోక్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ రంజిత్ రావు గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆర్మూర్ డివిజన్ పరిధిలో ఎక్సైజ్ శాఖ సేవలు మరింత సమర్థవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు." ఈ కార్యక్రమంలో రాజు గౌడ్, రంగు పేపర్ గౌడ్ తదితర గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## చిలిపిచెడ్ మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ అనిల్ ఆగ్రహం

**- తప్పుడు నివేదిక పంపిన అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్‌లి**



చిలిపిచెడ్ సెప్టెంబర్ 30 విజన్ ఆంధ్ర మండల సర్వసభ్య సమావేశంలో చిలిపిచెడ్ సర్పంచ్ జూల అనిల్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త తహసీల్దార్ కార్యాలయం కోసం తప్పుడు నివేదిక పంపిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**సమావేశంలోనే అధికారులను నిలదీసిన సర్పంచ్**

శీలంపల్లి గేటు వద్ద ప్రపోజ్ చేసిన భూమి వాస్తవంగా దొడ్డ మాధవ రెడ్డి, తండ్రి నారాయణ రెడ్డి స్వాధీనంలో ఉందని, అది గ్రామంలో అందరికీ తెలుసని సమావేశంలోనే అధికారులను నిలదీశారు. తెలిసి కూడా కావాలనే ఆయన పేరు దాచిపెట్టి, అదే భూమి దుష్యంత్ రెడ్డి, ధర్మారెడ్డి, భూపాల్ రెడ్డిలకు చెందినదిగా తప్పుడు నివేదిక తయారు చేసి కలెక్టర్ గారికి పంపారని ఆరోపించారు.

**రేపు కోర్టు చిక్కులు వస్తే అధికారులదే బాధ్యత**

ఇలాంటి తప్పుడు నివేదికల వల్ల రేపు కోర్టు కేసులు వచ్చి భవన నిర్మాణం ఆగిపోతే దానికి పూర్తి బాధ్యత తప్పుడు నివేదిక పంపిన అధికారులదే అవుతుందని సమావేశంలో హెచ్చరించారు. అభివృద్ధిని కావాలనే అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**BNS కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

ఇది చిన్న పొరపాటు కాదని, దీనీ సెక్షన్ 198, 217, 318(4), 336, 338, 340 కింద 7 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే నేరమని అన్నారు. కేవలం మెమోలు, శాఖపరమైన చర్యలు కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అలాగే సర్వే నెం.385 లోని రైతు వేదిక 20 గుంటల భూమికి వెంటనే హద్దు రాళ్ళు వేయాలని సమావేశంలో తీర్మానం చేయాలని కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



బెల్లంపల్లి సెప్టెంబర్ 30 విజన్ ఆంధ్ర : ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు, వంటశాల, తరగతి గదులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం సకాలంలో రుచికరమైన పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఎస్ ఓ కవిత తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారు?

**అధికారులను ప్రశ్నించిన సర్పంచులు.. పెండింగ్ బిల్లులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెల్లడి**

చౌటకూర్, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): గ్రామాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు పూర్తయినప్పటికీ వాటికి సంబంధించిన బిల్లులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని, బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టత ఇవ్వాలని పలువురు సర్పంచులు అధికారులను ప్రశ్నించారు. గ్రామాల అభివృద్ధి కోసం నిధులు వెచ్చించి పనులు పూర్తి చేసినప్పటికీ బిల్లులు మంజూరు కాకపోవడంతో గ్రామపంచాయతీలు, పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.

చౌటకూర్ మండల ప్రత్యేకాధికారి వసంతకుమారి అధ్యక్షతన బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ శాఖల పనితీరు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతి తదితర అంశాలపై సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు.

**పంచాయతీరాజ్ పనులపై సుదీర్ఘ చర్చ**

సమావేశంలో ప్రధానంగా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులపై సభ్యులు ప్రశ్నలు సంధించారు.



గ్రామాల్లో నిర్మించిన పంచాయతీ భవనాలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల పనుల పురోగతిపై అధికారులు వివరాలు వెల్లడించారు. ఇప్పటికే పనులు పూర్తయినప్పటికీ బిల్లులు మంజూరు కాకపోవడంతో సంబంధిత గ్రామపంచాయతీలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పలువురు సర్పంచులు పేర్కొన్నారు.

గ్రామాల్లో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అప్పులు చేసి, అందుబాటులో ఉన్న నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని, పనులు పూర్తయిన తర్వాత కూడా బిల్లులు చెల్లించకపోవడంతో ఆర్థిక భారం పెరుగుతోందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లుల చెల్లింపులో జాప్యానికి కారణాలను అధికారులు స్పష్టంగా తెలియజేయాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను త్వరితగతిన పరిష్కరించాలని వారు కోరారు.

**గ్రామ సమస్యలకు పరిష్కారం చూపాలి**

మండలంలోని పలు గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర సమస్యలు ఉన్నాయని సమావేశంలో సభ్యులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు అవకాశం ఉంటుందని సభ్యులు పేర్కొన్నారు. పెండింగ్ పనులు, బిల్లుల చెల్లింపులు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సమావేశంలో సూచించారు.

మండల సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండ లో డబల్ బెడ్ గందరగోళం

**-రద్దు చేసిన జాబితా రాత్రి చెల్లుబాటా ?**

**- ఆందోళన చెందుతున్న దరఖాస్తు దారులు**

**- మళ్లి విచారబ చెయ్యాలని ప్రజల డిమాండ్**

బాల్కొండ(నిజామాబాదు జిల్లా) సెప్టెంబర్ 30:–తెలంగాణ ప్రభుత్వశీ ప్రజా పాలన, గ్రామ సభలు ఏర్పాటు చేయగ డబల్ బెడ్ రూముల కోసం దరఖాస్తుల నమోదు చేసిన రిజిస్టర్లు కనపడ కుండా పోయిందని బాల్కొండ లో బుధవారం రోజు బాల్కొశీడ 2వ విడుత డబల్ బెడ్ రూముల లక్కీ డ్రా బుధవారం సాయంత్రం రద్దు చేసి జాబితాను స్థానిక నాయకులు గ్రామ పంచాయతీ లో కూర్చుండి మరో జాబితాను రెవెన్యూ వారికీ అందజేరశారని ఆ జాబితానే మల్లి రాత్రి 10 గంటలకు ఎంపిక ఎలా చేసారని జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ ప్రదీప్ కుమార్, నర్సింగ్ రావు లు ప్రశ్నిస్తున్నారు. 2వ విడుత డబుల్ బెడ్ రూము అనర్హుల జాబిత మరియు ఆన్లైన్ నంబర్లు ఉన్న వారి (99) మంది లబ్ది దారుల పేర్లు మండల అభివృద్ధి అధికారి ద్వారా తహసిల్దార్ బాల్కొండ గారికి అంద జేశారు జాబితాలో క్రమ సంఖ్య (01) నుండి(54) ఇంటి నుంబర్ లు ఉండగా క్రమ సంఖ్య (01) నుండి (55)నుండి (99) వర్షకు ఇంటి నెంబర్లు ఎందుకు చూపలేదని ప్రజలు ఆరోపణలు ఆన్లైన్ వ్యవ హారంలో అనర్హుల జబితాలో ఆన్లైన్ నెంబర్ లేకుండానే సీరియల్ నెంబర్ 1 నుండి 407 వరకు ఇంటి నెంబర్లు ఉన్నాయ.కానీ 408 నుండి 987 ఆన్లైన్ నుంబర్లు ఇచ్చి, ఇంటి నెంబర్లు ఎందుకు చూయించ లేదని,శుక్రవారం వారం రోజున జిల్లా కలెక్టర్ కు ఈ నెల 25 న ఫిర్యాదు చేసారు.ఆన్లైన్ లో నమోదు కాకుండా చేయడం ఇదేశీ లాజిక్కో అర్థం కావడం లేదని డబల్ బెడ్ రూమ్ ల ఎంపికల్లో ఆర్థికంగా, వ్యవ సాయ భూములు,ఇల్లు ఉన్న వారికే ఇచ్చుకున్నారు.

# బెల్లంపల్లి కౌన్సిల్ సమావేశం.. 21 అంశాలకు ఆమోదం




బెల్లంపల్లి, సెప్టెంబరు 30 విజన్ ఆంధ్ర: బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం బుధవారం చైర్పర్సన్ దావ స్వాతి అధ్యక్షతన నిర్వహించారు. ఎజెండాలో పొందుపరిచిన 23 అంశాల్లో 21 అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. తాగునీరు, వీధిదీపాలు, పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ తదితర పనులకు నిధులు కేటాయించేందుకు నిర్ణయించారు.

**రూ.28.70 లక్షల మేర ఖర్చులు**

ఆమోదం పొందిన అంశాల్లో పేర్కొన్న మొత్తాల ప్రకారం మొత్తం రూ.28,70,129 మేర ఖర్చు చేయనున్నారు. ఇందులో తాగునీటి సరఫరా, పైపులైన్ల పనులకు రూ.8.22 లక్షలకు పైగా, వీధిదీపాల ఏర్పాటు, మరమ్మతులకు రూ.8.63 లక్షలకు పైగా కేటాయింపులు ఉన్నాయి.

పట్టణ పారిశుద్ధ్య పనుల కోసం డోజర్, జేసీబీ అద్దెకు తీసుకోవడానికి రూ.3 లక్షలు, కుక్కలు, కోతులు, ఆవుల నియంత్రణ చర్యలకు రూ.5 లక్షలు కేటాయించనున్నారు. హైడ్రాలిక్ లాడర్ మరమ్మతులకు రూ.67,614, బాలాజీ థియేటర్ వద్ద రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల తొలగింపునకు రూ.1,41,340 ఖర్చు చేయనున్నారు.

**వార్డుల్లోనూ పలు పనులు**

2, 7, 11, 24, 25, 27వ వార్డుల్లో కల్వర్టులు, డ్రెయిన్ వాల్స్, ఐరన్ గ్రిల్, సీసీ రోడ్డు ప్యాచ్వర్క్ పనులకు నిధులు కేటాయించారు. 26వ వార్డులో ఏసీ పైపులైన్ తొలగించి కొత్త హెచ్డీపీఈ పైపులైన్ ఏర్పాటుకు రూ.5 లక్షలు, 17వ వార్డులో వీధిదీపాల స్తంభాల పెడస్టాళ్ల నిర్మాణానికి రూ.49 వేలు మంజూరు చేయనున్నారు.

వీధిదీపాల నిర్వహణకు ఆరుగురు పనివారిని రోజువారీ కూలీ పద్ధతిలో నియమించేందుకు సుమారు రూ.5 లక్షల వ్యయానికి ఆమోదం లభించింది. తాగునీటి సరఫరా పనుల పర్యవేక్షణకు సూపర్వైజర్ను నెలకు రూ.15 వేల వేతనంతో నియమించేందుకు కూడా కౌన్సిల్ నిర్ణయించినట్లు ప్రకటనలో తెలిపారు

# కలెక్టర్ ద్వారానే రిమ్స్, సూపర్ స్పెషలిటీ కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

## – ఏఐటీయూసీ డిమాండ్



ఆదిలాబాద్ అర్బన్, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్లోని రిమ్స్ మరియు సూపర్ స్పెషలిటీ ఆసుపత్రుల కాంట్రాక్ట్ కార్మికులకు జిల్లా కలెక్టరే నేరుగా వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ ఆధ్వర్యంలో లేబర్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు నల్ల శివన్న అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించగా, లేబర్ డిప్యూటీ కమిషనర్ ముత్యం రెడ్డితో ఫోన్ ద్వారా మాట్లాడి కార్మికుల సమస్యలను వివరించారు. కొత్తగా నియమితులైన కాంట్రాక్ట్ ఏజెన్సీ యజమానులు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వకుండా, కేవలం రూ. 11 వేల వేతనమే ఇస్తామని చెబుతూ కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. గతంలో మాదిరిగా జిల్లా కలెక్టర్ మెప్మా ద్వారానే కార్మికులకు జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ అందేలా చూడాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నిట్టెడి నగేష్, ఎండీ ఇర్ఫాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం అభివృద్ధి ఒకవైపు..? కాంట్రాక్టర్ అహంకారం మరోవైపు..?



భూపాలపల్లి సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర ) భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల్ కాళేశ్వరం ఆలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి నుండి198 నిదులను మంజూరు చేసింది ఇటీవల ఆలయ అభివృద్ధి పర్యవేక్షణ కోసం వచ్చిన ఐటీ మంత్రి కూడా నాణ్యతలో ఎలాంటి లోటు రావద్దని గోదావరి పుష్కరాలు లోపు పనులు సంపూర్తిగా పూర్తి కావాలని ఆదేశం జారీ చేశారు అదే ఆదేశాల అనుసారంగా ఆర్ అండ్ బి అధికారుల ఆధ్వర్యంలో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి ముందుగా ఆలయ లోని విజయ గణపతి ఆలయ పునాది పనులు పూర్తి కావస్తున్నాయి. మునులు, ఋషులు, దేవతామూర్తులు పురాతన దేవాలయాల్లో దేవునికి సంబందించిన హారాలు, నగలు, గుప్త నిధులు ఉన్నాయని ప్రచారం లో ఉన్నాయి. అవన్నీ తుంగలో పెట్టి ఇష్టరాజ్యం గా వ్యవహారిస్తున్న కాంట్రాక్టర్. ఆలయం పనులను సిసి కెమెరా ద్వారా బహిర్గతం చేయాల్సిన అవసరం ఎంతయినా ఉంది. అదే విధంగా ఆలయ చుట్టూ పడమర భాగంలోని పునాది పనులు అదేవిధంగా దక్షిణంలోని సరస్వతి ఆలయ పునాది పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి. ఇదే విధంగా ఆలయ అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి రాబోయే గోదావరి పుష్కరాల్లోపు ఆలయ అభివృద్ధి పూర్తి అయితాయని భక్తులు విశ్వసిస్తున్నారు

**జర్నలిస్టుపై అహంకారం ప్రదర్శించిన కాంట్రాక్టర్ పై చర్యలు ఏవి..?**

కాలేశ్వరం ఆలయ అభివృద్ధి పనులలో రామకృష్ణ కాంట్రాక్టర్ అహంకారాన్ని ప్రదర్శిస్తున్నాడని జర్నలిస్టు పై దౌర్జన్యానికి దిగి దులుసుగా ప్రవర్తించాడు కానీ అతనిపై ఆర్ అండ్ బి అధికారులు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు కూడా అతనిపై చర్యలు కూడా తీసుకోకపోవడం గమనార్హం, కాంట్రాక్టర్లకు అధికారాన్ని అంటగట్టి సంబంధిత అధికారులు వేడుకచూస్తున్నారని ప్రతిపక్షాల ఆరోపిస్తున్నారు జరిగిన సంఘటన పై అభివృద్ధి పనులను, నాణ్యత లోపాలను ప్రజలకు ప్రభుత్వానికి చేరవేసే జర్నలిస్టు పై దౌర్జన్యానికి దిగడం వెనుక కారణం ఏమిటో..? జర్నలిస్టులను కూడా లోపటికి రాకూడదని చెప్పడం వెనక ఆంతర్యమేమిటో..? ప్రతిపక్షాలకు జర్నలిస్టులకు సంబంధిత జిల్లా అధికారులు స్పష్టత ఇవ్వాలి..? జర్నలిస్టుపై అహంకారం ప్రదర్శించిన కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలి..! కాళేశ్వర ఆలయ అభివృద్ధికి కవరేజ్ కోసం వచ్చిన జర్నలిస్టులకు అనుమతి ఇచ్చి ఒక్క సమయాన్ని కేటాయించాలని కోరుతున్నారు.

# మూసి భూసేకరణపై రైతులతో ఆర్డీఓ వెంకట్ రెడ్డి సమావేశం..

బోడుప్పల్,సెప్టెంబర్30(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ లిమిటెడ్ పరిధిలో ప్రతిపాదిత భూసేకరణ, భూ మార్పిడి అంశాలపై బుధవారం పీర్జాదిగూడలోని మేడిపల్లి తహసీల్దార్ కార్యాలయంలో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఆర్డీఓ వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తహసీల్దార్ ఎం.వెంకట నరసింహా రెడ్డి,రెవెన్యూ అధికారులు,ప్రభావిత రైతులు పాల్గొన్నారు.ప్రభుత్వం ఎకరానికి 1400 గజాల స్థలాన్ని ఇవ్వాలని ప్రతిపాదించగా రైతులు మాత్రం ప్రస్తుత భూముల మార్కెట్ విలువలను దృష్టిలో ఉంచుకుని ఎకరానికి 1800 గజాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.నగర విస్తరణతో పరివాహక ప్రాంతాల్లో భూముల విలువ గణనీయంగా పెరిగిందని అందువల్ల తమకు న్యాయమైన పరిహారం అందించాలని కోరారు.అలాగే భూముల కన్వర్షన్‌ను ఉచితంగా చేపట్టడంతో పాటు రిజిస్ట్రేషన్ ఫీజులను పూర్తిగా మాఫీ చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు.భవిష్యత్తులో భూములను మల్టీపర్పస్ వినియోగానికి అనుమతించేలా స్పష్టమైన హామీలు ఇవ్వాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ మూసి అభివృద్ధి ప్రాజెక్టు నగరాభివృద్ధికి కీలకమైనదేనని అయితే రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం గజం స్థలం లక్షల రూపాయల విలువ పలుకుతున్న నేపథ్యంలో రైతులు వ్యక్తం చేస్తున్న ఆందోళనలు డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని కోరారు.ప్రజా ప్రభుత్వంలో ప్రతి వర్గానికీ సంక్షేమం అందుతున్నట్లే భూములు కోల్పోతున్న రైతులకు కూడా పూర్తి న్యాయం జరగాలని అన్నారు.రైతుల అభిప్రాయాలు సూచనలను అధికారులు నమోదు చేసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో బొమ్మల శ్రీరాములు, బద్దం జంగారెడ్డి,నరహరి,యాసారం శ్రీనివాస్,కుమ్మరి నర్సింహ,పరతం కృష్ణ,బొమ్మల రంగ నాయకులు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 9 దొంగతనం కేసులు ఛేదించిన మేడిపల్లి పోలీసులు

- నిందితుడి అరెస్టు.. రూ.2.50 లక్షల విలువైన ఆస్తి స్వాధీనం
- మేడిపల్లి ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి



బోడుప్పల్,సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన తొమ్మిది దొంగతనం కేసులను పోలీసులు ఛేదించారు. ఈ కేసులకు సంబంధించి ఒక నిందితుడిని అరెస్టు చేసి, అతడి వద్ద నుంచి నాలుగు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తి విలువ సుమారు రూ.2.50 లక్షలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు.మేడిపల్లి ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దొంగతనం కేసులపై ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తు చేపట్టారు. వివిధ ప్రాంతాల్లో జరిగిన దొంగతనాలకు సంబంధించిన వివరాలను సేకరించి, నిందితుడి కదలికలపై నిఘా పెట్టారు. దర్యాప్తులో లభించిన ఆధారాల ఆధారంగా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల విచారణలో నిందితుడి నుంచి దొంగతనాలకు సంబంధించిన నాలుగు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.2,50,000 ఉంటుందని పోలీసులు తెలిపారు.

నిందితుడి వివరాలు: బబ్లు పాశ్వాన్ (45), తండ్రి పేరు చోటు పాశ్వాన్. కూలీగా పనిచేస్తున్న ఇతడు ప్రస్తుతం చింతల్‌లోని గణేష్‌నగర్, షా సినిమా థియేటర్ వెనుక ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. ఇతడి స్వస్థలం జార్ఖండ్‌లోని గిరిడిహ్ ప్రాంతం.

మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన మొత్తం 9 దొంగతనం కేసులకు సంబంధించి నిందితుడిపై చర్యలు తీసుకున్న పోలీసులు, స్వాధీనం చేసుకున్న వాహనాలు, సెల్‌ఫోన్లను కేసు దర్యాప్తులో భాగంగా నమోదు చేశారు. అనంతరం నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా, రిమాండ్‌కు తరలించారు.

ఈ సందర్భంగా దొంగతనాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని మేడిపల్లి ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి పోలీసులకు సూచించారు.

# సిపిఆర్ తో శిశువుకు ప్రాణం పోసిన 108 ఈఎంటి



తెలకపల్లి, సెప్టెంబర్ 30( విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని బొపెల్లి గ్రామానికి చెందిన సుప్రియ మగ బిడ్డకు జన్మనిచ్చింది శిశువు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడగా శిశువును నాగర్ కర్నూల్ ఆసుపత్రికి తరలిస్తూ మార్గ మధ్యలో ఈఎంటి శ్రీకాంత్,డాక్టర్ కాశిరెడ్డి సలహా మేరకు సిపిఆర్ నిర్వహించారు ఈ క్రమంలో శిశువు స్పృహ వచ్చి కోలుకున్నాడు సమయస్ఫూర్తితో శిశువుకు ప్రాణం పోసిన ఈఎంటి శ్రీకాంత్ కు108 సిబ్బందికి,కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కమీషన్‌లు వస్తేనే పనులు చేయిస్తున్న దుద్దిళ్ల...

- ఏడాది గడిచిన కాటారం మార్కెట్ చేయకపోవడం అవమానం
- 40 ఏండ్లు అవకాశం ఇచ్చినా ప్రజలను పట్టించుకోని దుద్దిళ్ల కుటుంబం
- ఎన్ని కేసులు పెట్టినా ఎన్ని కుట్రలు చేసిన ప్రజల పక్షాన పోరాటం చేస్తాం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




కాటారం డివిజన్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): మంథని నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ఐ టి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌కు కమీషన్‌లు ముట్టితేనే అభివృద్ధి పనులు చేస్తాడని, లేకుంటే పనులు అర్థాంతరంగానే ఆగిపోతాయని చెప్పడానికి కాటారం వెజ్ నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణమే నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బుధవారం కాటారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న వెజ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది క్రితం కాటారం కేంద్రంలో వెజ్ నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ శిలాఫలకం వేసి శంకుస్థాపన చేశాడని తెలిపారు. ఏడాది గడిచినా ఈ పనులు పూర్తి చేయకపోవడం అవమానమని ఆయన అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాటారం మండల ప్రజలు దుద్దిళ్ల శ్రీధర్‌కు మెజార్టీ ఇస్తారని, అలాంటి మండల ప్రజల కోసం చేసిందేమీ లేదన్నారు. 40ఏండ్లుగా దుద్దిళ్ల కుటుంబానికి ప్రజలు అవకాశం ఇస్తున్నారని, ఎనిమిదిసార్లు అధికారం ఇస్తే పదవులు పొంది వేల కోట్లు సంపాదించుకున్నారే కానీ ప్రజల గురించి పట్టించుకోవడం లేదన్నారు. దుద్దళ్ల శ్రీధర్‌కు ప్రజలతో ఓటు బంధం తప్ప పేగు బంధం లేదనే విషయం అర్థం అయిందన్నారు. కమిషన్లు ఎక్కడ వస్తే అక్కడ పనులు చేస్తా ఉన్నారని ఆయన ఆరోపించారు. ఈ ప్రాంతంలో జరిగే ఒకటి రెండు పనులు కేవలం కమిషన్ కోసమే జరుగుతానయని ఆయన అన్నారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన కాళేశ్వర ఆలయాన్ని కూల్చివేయవద్దని చెప్పమని, కానీ ఆ పనుల్లో 20 శాతం కమీషన్ వచ్చింది కనుకనే పనులు మొదలు పెట్టారని, అదే మార్కెట్‌కు ఎలాంటి కమీషన్ రాకపోవడంతో పనులు పూర్తి చేయడం లేదన్నారు. ఏడాది గడిచినా కాటారం మార్కెట్‌ను పూర్తి చేయని వాళు ఇంత పెద్ద కాళేశ్వరం ఆలయాన్ని ఎలా పూర్తి చేస్తారనే ఆందోళన నెలకొందన్నారు. కాళేశ్వరం ఆలయ అభివృద్ధి కోసం కలెక్టర్ వద్ద వంద కోట్ల రూపాయలు తీసుకచ్చి పెట్టాలని చెప్పినా ఇప్పటి వరకు నిధులు తీసుకురాలేదన్నారు. వచ్చే ఏడాది గోదావరినది పుష్కరాలు ఉన్నాయని, ఈ పుష్కరాలకు అనేక ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి పుష్కర స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకుంటారని, ఆ సమయానికి ఆలయ నిర్మాణం పూర్తి కాకపోతే భక్తులకు స్వామివారి దర్శనం ఎలా కలుగుతుందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తర్వాత మాసారే అని స్థానిక నాయకులు సంకలు కొట్టుకుంటూ సంబరపడుతున్నారని, ఈ సంతోషం చెవులకు మాత్రమేనని ఆయన ఎద్దేవా చేశారు. ఈ ప్రాంత ప్రజల ఆకలి తీర్చాలే భావితరాలు బాగుపడాలనే ఆలోచనతోనే తాము పదేపదే చెప్తున్నామని, తాము ప్రశ్నిస్తే అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ మట్టిలో పుట్టి ఈ మట్టిలో పెరిగిన తాము ఈ ప్రాంతం, ఈ ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటామని, ఎన్ని కేసులు పెట్టినా పోరాటం ఆగదన్నారు. మూడు ఓట్లు ఉన్న మీ కుటుంబానికి నలభై సంవత్సరాలుగా అవకాశం ఇస్తున్న ఈ సమాజాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తున్నామని, కాటారం కేంద్రంలోని మార్కెట్ పూర్తి చేయకపోవడంతో కూరగాయలు అమ్ముకునే చిరువ్యాపారులు రోడ్లపై పెట్టి అమ్ముకుంటూ ఇబ్బందులు పడుతున్నారని, ఇటు చిరు వ్యాపారులు అటు ప్రజల ఇబ్బదులను దృష్టిలో పెట్టుకుని మార్కెట్‌ను వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మంథని ఎమ్మెల్యే ఈ ప్రాంత ప్రజల కష్టాలను పట్టించుకోకుండా తన తమ్ముడితో హైదరాబాద్‌లో నాలుగు ఆఫీసులు పెట్టించి ఇప్పటికే నాలుగు వేల కోట్లు సంపాదించుకున్నాడని, కానీ ఈ నియోజకవర్గ ప్రజల కోసం నాలుగు ఐటీ కంపెనీలు ఒక ఇండస్ట్రీ కోసం ఇప్పటి వరకు కనీసం ప్రతిపాదన చేయలేదన్నారు. ఎంతో మంది పిల్లలు ప్రతి ఏటా ఉన్నత చదువులు చదువుకుని నిరుద్యోగులుగా ఉంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తు కోసం మూడు సంవత్సరాలైనా ఆలోచించలేదని, వాళ్ళు మాత్రం నాలుగు ఆఫీసులు పెట్టుకొని వేల కోట్లు సంపాదించుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేస్తూ అప్రమత్తం చేస్తామని, ఈ సమాజం అభివృద్ధి కోసం ఆలోచిస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జక్కు రాకేష్, సర్పంచ్ పంతకాని సడవలి, తోట జనార్ధన్, మర్కా రాము,రత్న సౌజన్య రెడ్డి, లక్ష్మీ చౌదరి, కొండ గొల్ల వెంకటస్వామి, నరివెద్ది శ్రీనివాస్,జక్కు శ్రావణ్, మానేం రాజబాబు, టైలెని సతీష్, రామిల్ల రాజు,ఉప్పు సంతోష్, గాజుల విక్రం, కామెడీ ప్రమోద్, కొండపర్తి రవి, గంట శ్రావణ్, తూటి మనోహర్, మంతెన టోనీ, బోడ తిరుపతి, రమణ, చీమల వంశీ, జనగామ రాజబాబు, బొద్దు రాజబాబు, చల్ల శేఖర్, మురహరి చారి, జిముడ వంశీ, సోదరి రాజశేఖర్, రాజేంద్రప్రసాద్, దుర్గం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల అంటే సిరులకు నిలయం.

అవన్నీ ఎట్ల వచ్చినయ్? దుబాయ్ పాసుపోర్టు బ్రోకర్ కొడుకుగా... అమెరికాలో అంట్లు తొమిని... హోటళ్ళలో చిప్పలు కడిగిన వాడికి ఇన్ని కోట్లు ఎలా వచ్చాయి?

దాదాపు అర డజను సార్లు సిరిసిల్లో కేటీఆర్‌ను గెలిపించినా ఇక్కడి చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఎందుకు ఆగలేదు?

గల్ఫ్ దేశాలకు వలసలు ఎందుకు తగ్గలేదని నిలదీశారు. విదేశాలకు వెళ్లిన వలస కార్మికులు పడుతున్న ఇబ్బందులను అందరం చూస్తున్నాం. ఇన్ని సంవత్సరాలు అధికారంలో ఉన్న వారు సిరిసిల్ల ప్రజలకు ఏం చేశారో ఆలోచించుకోవాలి.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వలస కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఆది శ్రీనివాస్, ఎరవర్తి అనిల్ ఎన్నోసార్లు ప్రతిపాదనలు తీసుకొచ్చారని తెలిపారు. అందుకే తమ ప్రభుత్వం వలస కార్మికుల కోసం ప్రత్యేక విధానం తీసుకొచ్చి, ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల సహాయం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.

2004, 2006, 2008 ఎన్నికల్లో కేసీఆర్‌ను గెలిపించిన కరీంనగర్ ప్రజలను 2009లో వదిలేసి పాలమూరుకు వెళ్లారు. కరీంనగర్ ప్రజల లాగానే మా పాలమూరు బిడ్డలు కూడా మంచివాళ్లని, అందుకే కేసీఆర్‌ను 2009 పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా పాలమూరు ప్రజలను మోసం చేసి, గజ్వేల్‌కు వెళ్లిపోయారని ఆరోపించారు.

అమెరికాలో కేటీఆర్ పనిచేసిన సమయంలో బాత్‌రూమ్‌లు కడిగినా, హోటళ్లలో పాత్రలు కడిగినా.. అంత తక్కువ కాలంలోనే లక్షల కోట్ల రూపాయల సంపద ఎలా వచ్చిందో చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారని, అదే ప్రశ్నను తాను కూడా అడుగుతున్నా.

సిరిసిల్ల ప్రజలు కూడా విదేశాలకు వలస వెళ్తున్నారని, వారు ఎంత సంపాదిస్తున్నారో మనకి తెలుస్తుందని కానీ, కేటీఆర్ సంపద ఎలా పెరిగిందో ప్రజలు ప్రశ్నించాలి.

'ఆవు చేలో మేస్తే.. దూడ గట్టున మేస్తుందా?' ... మానేరు ఇసుక దోపిడీ జరిగింది. నేరెళ్ల ఘటనలో దళితులపై పోలీసులు దాడి చేశారు, కరెంటు షాక్ పెట్టి వారి జీవితాలను నాశనం చేశారు. ఇవన్నీ కేసీఆర్ సడ్డకుడి కొడుకు సంతోష్ చేశాడు కదా.

మిడ్‌మానేరు ప్రాజెక్టు కారణంగా ఇళ్లు కోల్పోయిన సమయంలో 2015లో ఆయన సడ్డకుడి కొడుకు కుటుంబ సభ్యుల పేర్లతో ఇళ్లను పొందారు. ఆనాడు తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారిగా చూపించిన వారు తర్వాత కోట్లాది రూపాయల ఆస్తులు ఎలా సంపాదించారు.

ఒకరు గోదావరి జలాలను కొల్లగొట్టారని, ఇంకొకరు మానేరు ఇసుకను దోచుకున్నారని, మరొకరు హైదరాబాద్‌లో ఆంధ్ర వ్యాపారులతో చేతులు కలిపి వేల కోట్ల రూపాయలు, భారీగా భూములు సంపాదించారు.

నేత కార్మికులు, గీత కార్మికులు, రైతులను ఆదుకుంటామని చెప్పి.. చివరకు వారిని గోదావరిలో నట్టేట ముంచారు.

వేములవాడ రాజన్నకు, భద్రాద్రి రాముడికి కూడా శఠగోపం పెట్టిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది కేసీఆర్ ఒక్కరే. 2014 అధికారంలో వచ్చాక... ఈ రెండు దేవాలయాలకు నిధులు ఇస్తానని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వని దుర్మార్గులు.

తమ ప్రభుత్వం కేవలం రెండున్నరేళ్లలో చేనేత కార్మికుల కోసం రూ.1,730 కోట్లు ఖర్చు చేసిందని సీఎం తెలిపారు. అదే గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ.2000 కోట్లు మాత్రమే ఖర్చు చేశాం.

వేములవాడ అభివృద్ధికి రూ.1,500 కోట్లు ఇచ్చామని, ఇక్కడే యంగ్ ఇండియా స్కూల్, ఎంఆర్ఓ కార్యాలయాలు, మహిళా పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా ద్వారా రైతులను ఆదుకున్నాం.

'పిల్లకాకికి ఏం తెలుసు ఉండేలు దెబ్బ' అన్నట్టు అమెరికా హోటళ్లలో పాత్రలు కడిగిన కేటీఆర్‌కు రాజకీయ దెబ్బ అంటే ఏమిటో 2023లో



కాంగ్రెస్ కార్యకర్తలు ఇచ్చిన దెబ్బను ఆయన తండ్రిని అడిగి తెలుసుకోవాలి.

గజ్వేల్ గడిపై గురిపెట్టి అక్కడ బీఆర్ఎస్‌ను ఓడించామని, ఇప్పుడు సిరిసిల్ల గడిపై గురిపెట్టి కాంగ్రెస్ కార్యకర్తలు మర ఫిరంగుల్లా పేలుతారు. సిరిసిల్లలో పాదయాత్ర చేస్తుంటే ప్రజల కళ్లలో మార్పు స్పష్టంగా కనిపించింది. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక పద్మశాలి బిడ్డను పెద్దల సభకు పంపించాలని, సిరిసిల్ల నుంచి గెలిచిన ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇచ్చేలా చూడాలని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను కోరుతున్నా. సిరిసిల్లలో ఓట్లు వేస్తే గతంలో కల్వకుంట్ల కుటుంబానికి పెద్ద ఎత్తున పచ్చ నోట్లు వచ్చి పడ్డాయి. తెలంగాణలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పొన్నం ప్రభాకర్ మంత్రులుగా ఉన్నారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటే ఎర్రబెల్లి దయాకర్‌రావు, తన సడ్డకుడి కొడుకు సంతోష్‌రావుకు ఎంపీ పదవులు వచ్చాయి.

ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్‌గా వినోద్‌కుమార్‌ను కేసీఆర్ నియమిస్తే... తాను బీసీ బిడ్డ గద్వాల విజయలక్ష్మిని ఆ స్థానంలో నియమించా. నిజామాబాద్‌లో కేసీఆర్ కుమార్తెను ఓడించిన తర్వాత ఆమెకు వెంటనే ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని, తాను మాత్రం తెలంగాణ కోసం పోరాడిన విజయశాంతిని ఎమ్మెల్సీగా చేశా.

కాంగ్రెస్ పార్టీ బీసీ బిడ్డ మహేశ్‌కుమార్ గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా చేసిందని, గతంలో వైఎస్--డీఎస్ జోడీ ఉంటే.. ఇప్పుడు రేవంత్--మహేశ్ జోడీ బలంగా పని చేస్తుంది ప్రజా సంక్షేమం కోసం తెలంగాణలో.

దళిత ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తానని, ప్రతి ఇంటికీ ఉద్యోగం ఇస్తానని కేసీఆర్ హామీలు ఇచ్చా కదా. కానీ వాటిలో ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదు ఎందుకు? బదులుగా కుటుంబ ఆస్తులు, ఫామ్‌హౌస్‌లు పెంచుకున్నారు. ఇదంతా యావత్ తెలంగాణ చూసింది.

మీ ఫామ్‌హౌస్‌లు మాత్రం సకాలంలో పూర్తి చేసుకున్నారు.. మరి పేదల కోసం ఇచ్చిన హామీలను ఎందుకు పూర్తి చేయలేదు?. పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఎందుకు నిర్మించలేదు.

ఇవన్నీ చేయకుండా నన్ను రిబ్బన్ కట్టింగ్ సీఎం అంటే ఏంటీ? మీరు చేయని పనులను నేను వచ్చి... చేసిన తర్వాత రిబ్బన్ కడుతున్న. మీ ఫాంహౌసులు, ప్రగతి భవన్ లు సకాలంలో పూర్తి అవుతాయి. పేదల ఇండ్లు మాత్రం కావా?

బీఆర్ఎస్ నాయకులను బడికి రాని బడి దొంగలు... ఆఖరికి బతుకమ్మ చీరల పంపిణీలో కూడా కమిషన్లు తీసుకున్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక, మా అధికారి శైలజా రామయ్యర్ వచ్చి అడిగిన తర్వాత చేనేత కార్మికులకు బతుకమ్మ చీరల బకాయిలను చెల్లించాం.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల ఆత్మగౌరవానికి సంబంధించిన రేషన్ కార్డులు ఇవ్వలేదని, సన్నబియ్యం ఇవ్వలేదని, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేదని విమర్శించారు.

రా బిడ్డా.. అసెంబ్లీకి. చర్చ పెడదాం. నువ్వు ఏం ఇచ్చావో.. నేను ఏం ఇచ్చానో అక్కడే చెబుదాం అంటూ కేటీఆర్ కు సవాల్ విసురుతున్న. ఈ పనికిమాలిని శ్వేత పత్రాలు ఎందుకు?

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించింది. బస్సుల్లో టికెట్ అడిగితే మీ తమ్ముడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఉచిత ప్రయాణం అని... నా ఫోటోను చూపించాలని మహిళలకు సూచించా

మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతి నెల ఆర్టీసీకి నిధులు చెల్లిస్తున్నారని, రెండున్నరేళ్లలో రూ.12 వేల కోట్లు చెల్లించాం.

పండుగ సందర్భంగా మహిళలు తమ ప్రభుత్వం అందించిన చీరలు కట్టుకుని వచ్చారని, గత ప్రభుత్వం ఇచ్చిన చీరలను ప్రజలు వ్యవసాయ పొలాల్లో పిట్టలు, కాకులను తరిమేందుకు ఉపయోగించేవారు.

గతంలో పాలపిట్ట రంగు చీరలు ఇచ్చారని, ఈసారి చిలుకపచ్చ చీరలు ఇస్తాం మా ఆడబిడ్డలకు.

గత పాలకులు మాత్రం, ఇసుక నుంచి చీరల వరకు, కాంట్రాక్టుల నుంచి లిక్కర్ కమిషన్ల వరకు అన్ని రంగాల్లో దందా... దోపిడీ జరిగింది.

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని హామీలను అమలు చేస్తోంది. ఇప్పటికే 75 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. అప్పుల్లో ఉన్న తెలంగాణను, విధ్వంసానికి గురైన తెలంగాణను అభివృద్ధి, వికాసం వైపు తీసుకెళు తున్నాం.

తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు, చాకలి ఐలమ్మ మనవరాలికి, నేరెళ్ల శారదకు కీలక పదవులు ఇచ్చాం. మహిళలకు, బీసీలకు, దళితులకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది..

నేను సిరిసిల్ల ప్రజలను అడుగుతున్న... మళ్లీ గడీల వైపు, రాతియుగం వైపు వెళ్లాలా? లేక ప్రజల తెలంగాణ వైపు ముందుకు సాగాలా?

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఒక దళితుడిని స్పీకర్‌గా నియమించిందని, ఆయనను 'అధ్యక్షా' అని సంబోధించాల్సి వస్తుందనే కారణంతోనే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు. దళిత స్పీకర్‌పై జరిగిన వ్యాఖ్యలను కేసీఆర్ కనీసం ఖండించలేదు ఎందుకు?

దళితులు వస్తే పసుపు నీళ్లతో కడుతారా? అంత అహంకారం ఎందుకు?... మన ప్రాంత దళితులు ఆకలినైనా భరిస్తారని, కానీ అవమానాన్ని మాత్రం భరించరని గుర్తుంచుకోవాలి. 21వ శతాబ్దంలో కూడా దళితులపై ఇలాంటి అరాచకం ఎందుకో సమాధానం చెప్పాలి.

కేటీఆర్ తన ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలి. కేటీఆర్‌కు దమ్ముంటే కేసీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావు ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలి. జన్వాడలో కేటీఆర్ ఫామ్‌హౌస్, శంకర్‌పల్లిలో సోదరి కవిత ఫామ్‌హౌస్, మొయినాబాద్‌లో హరీష్ రావు ఫామ్‌హౌస్, ఎర్రవెల్లి అయ్య కేసీఆర్ ఫాంహౌసులు ఉన్నాయి కదా. ఇవన్నీ ఎక్కడి నుంచి వచ్చాయి?

హైటెక్ సిటీ చుట్టుపక్కల డెక్కన్ సెరాయ్, ఎట్ హోమ్ సర్వీస్ అపార్ట్‌మెంట్లు, దాదాపు 400 గదుల హోటళ్ల ఎక్కడి నుంచి వచ్చాయి కేటీఆర్ కు? వీటిపై సమాధానం చెప్పే దమ్ము కేటీఆర్ కు ఉందా?

అమెరికా, సింగపూర్‌లో కూడా పెట్టుబడులు ఉన్నాయి కదా? ఇవన్నీ ఇంతవరకు ఎందుకు చెప్పలేదంటే? పార్ట్-2 ఉంది కదా.

తాను ఉన్నది ఉన్నట్లుగా సిరిసిల్ల ప్రజలకు చెప్పాలనుకుంటున్నా. సిరిసిల్ల ప్రజల జీవితాలు మాత్రం పెద్దగా మారలేదని, కొందరి జీవితాలు మాత్రం అనూహ్యంగా ఎలా మారిపోయాయో ప్రజలు ఆలోచించాలి. సిరిసిల్లలో కాంగ్రెస్ గెలిస్తే ఆ అభ్యర్థికి మంత్రి పదవి ఇచ్చి ప్రజలకు అండగా నిలుస్తాం. సిరిసిల్ల ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే బాధ్యతను తాను స్వయంగా తీసుకుంటా బీఆర్ఎస్, కేసీఆర్, కేటీఆర్ మీకు గతం. ఇకపై అంతా కాంగ్రెస్.. అంతా మూడు రంగుల జెండానే 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని సిరిసిల్ల ప్రజలకు చెబుతున్నా. సిరిసిల్లను అభివృద్ధి చేసే బాధ్యతను తానే తీసుకుంటా. నేరెళ్ల బాధితులను సాక్షిగా... బీఆర్ఎస్ రాజకీయాలకు ముగింపు పలికేందుకు సిరిసిల్ల ప్రజలు సిద్ధంగా ఉన్నారని నమ్ముతున్నా.

# బాహ్య మూల్యాంకనం చేయాలనే విద్యాశాఖ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

## - టీపీటీఫ్ జిల్లా నాయకులు డిమాండ్

గాదిగూడ, సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర) 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు పరీక్ష ఫలితాలతో మార్కులు,ర్యాంకులతో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థిని అకాడమిక్ ఇయర్ పూర్తైన తరువాత వెంటనే పై తరగతికి ప్రమోట్ చేస్తున్న విద్యాశాఖ. పరీక్షలు, మార్కులు, ర్యాంకుల తదితరాలతో ఒత్తిడి లేకుండా విద్యార్థులు స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యనభ్యసించాలనే మనోవైజ్ఞానిక శాస్త్ర సూత్రాలకు భిన్నంగా బాహ్య ముల్యాంకణాన్ని ప్రవేశ పెట్టడం హాస్యాస్పదం. ఇట్టి చర్య విద్యార్థుల మానసిక, ఉద్వేగాలపై ప్రతికూల ప్రభావాలను చూపుతుంది అన్నారు.పాఠశాలల్లో బోధనాభ్యసన కార్యక్రమాలు జరుగుతున్న సందర్భంలో నిర్వహిస్తున్న సమ్మేటివ్ పరీక్ష జవాబు పత్రాల విషయాన్ని బోధించిన ఉపాధ్యాయులు మూల్యాంకనం చేయడం వల్ల విద్యార్థులు ఏ విషయాలపట్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో, వెనకబడి ఉన్నారో అవగతమవుతుంది ఉపాధ్యాయులు తమ బోధనావ్యూహాలను మార్పులు, చేర్పులు చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. రెమెడియల్ తరగతుల నిర్వహణకు దోహదమవుతుంది పేర్కొన్నారు.పాఠశాలలో మొదటి పర్యవేక్షణాధికారిగా ప్రధానోపాధ్యాయులు తమ విధులను నిర్వహిస్తున్నారు. పాఠశాలల్లోని ప్రతి సంఘటన, అంశంపై వారి పర్యవేక్షణ ఉంటుంది.ఆ వైపుగా ఎక్కడైనా లోపాలు జరిగితే ఉన్నతాధికారులు పర్యవేక్షణ నపరించవచ్చు,కాని దానికి భిన్నంగా మొత్తం ఉపాధ్యాయ వ్యవస్థ ని శంకించే విధంగా, వ్యవస్థను అవమానానికి గురి చేసే విధంగా బాహ్య మూల్యాంకన ఉత్తర్వులు ఉన్నవి అసలు పదవ తరగతి మూల్యాంకనం డబ్బులు సంవత్సరాలైనా చెల్లించని విద్యాశాఖ హోమ్ ఎగ్జామ్స్ బాహ్య మూల్యాంకనానికి నిధులు విడుదల చేస్తామనడం హాస్యాస్పదం అకస్మాత్తుగా బాహ్యమూల్యాంకన ఏర్పాటు చేస్తే పరీక్షల్లో ఏం జరుగుతుందో అందరికీ తెలిసిన విషయమే విద్యాశాఖలో సంస్కరించాల్సిన ఎన్నో విషయాలు ఉన్నాయని పాఠశాలల్లో వసతులు కల్పించాలి ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేవిధంగా చూడాలని డిమాండ్ చేశారు.ప్రతిభకు సంబంధం లేకుండా వయసుతో అడ్మిషన్ కల్పించే ప్రభుత్వ పాఠశాలల్లో బాహ్యమూల్యాంకనం సిద్ధత లేకుండా ఈ సంవత్సరమే నిర్వహించాలని విద్యాశాఖ వింత విపరీత నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం కాబట్టి ఇట్టి ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించు కోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ( టీపీటీఫ్ ) ఆదిలాబాద్ పక్షాన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోతే శ్రీనివాస్,బి.వృకోధర్,డిమాండ్ చేశారు.

# జర్నలిస్టుపై అహంకారం ప్రదర్శించిన కాంట్రాక్టర్ పై చర్యలు ఏవి..?

మహాదేవపూర్ సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర ) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులలో రామకృష్ణ కాంట్రాక్టర్ అహంకారాన్ని ప్రదర్శిస్తున్నాడని జర్నలిస్టు పై దౌర్జన్యానికి దిగి దులుసుగా ప్రవర్తించాడు కానీ అతనిపై ఆర్ అండ్ బి అధికారులు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు కూడా అతనిపై చర్యలు కూడా తీసుకోకపోవడం గమనార్హకం, కాంట్రాక్టర్లకు అధికారాన్ని అంటగట్టి సంబంధిత అధికారులు వేడుకచూస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి జరిగిన సంఘటన పై అభివృద్ధి పనులను, నాణ్యత లోపాలను ప్రజలకు ప్రభుత్వానికి చేరవేసే జర్నలిస్టు పై దౌర్జన్యానికి దిగడం వెనుక కారణం ఏమిటో..? జర్నలిస్టులను కూడా లోపటికి రాకూడదని చెప్పడం వెనక ఆంతర్యమేమిటో..? ప్రతిపక్షాలకు జర్నలిస్టులకు సంబంధిత జిల్లా అధికారులు స్పష్టత ఇవ్వాలి..? జర్నలిస్టుపై అహంకారం ప్రదర్శించిన కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలి..! కాళేశ్వర ఆలయ అభివృద్ధికి కవరేజ్ కోసం వచ్చిన జర్నలిస్టులకు అనుమతి ఇచ్చి వారికీ సమయాన్ని కేటాయించాలని కోరుతున్నారు.

# పెద్దాపూర్ గ్రామస్థులు కాశి లో ఘనపతి నిమజ్జనం

భూపాలపల్లి సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి జిల్లా పెద్దాపురం మండలం లోని గణపతి నవరాత్రులు ముగిసిన రోజు నిమజ్జనం కొరకు కాశీ కి గ్రామస్థుల తో సుమారు 41 మంది తో వినాయకుని తీసుకవెళ్లి అక్కడ నిమజ్జనం చేయడం జరిగింది. మేము ఎన్నో సంవత్సరాలుగా మేము గంగా నది లో వినాయకుడిని నిమజ్జనం చేయాలనే ఒక కోరిక ఉండి పోయింది. ఈ సంవత్సరం ఆ కోరిక తీరింది. ఆ ఘననాధుని దయ కల్పించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమం లో ఈ యొక్క నిమజ్జన కార్యక్రమం శంకర్, తిరుపతి ల ఆధ్వర్యంలో గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



# గ్రామ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## - కార్యదర్శికి వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు



లింగాల గణపురం సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని కుందారం గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గ్రామ కార్యదర్శికి గ్రామస్తులు వినతిపత్రం (మెమోరాండం) అందజేశారు. ముఖ్యంగా ప్రజలు విషజ్వరాలతో బాధపడుతున్న నేపథ్యంలో వెంటనే దోమల నివారణ మందు పిచికారీ చేయాలని కోరారు.

అలాగే గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, సీసీ రోడ్లు లేని ప్రాంతాల్లో రోడ్లు నిర్మించడం, డ్రైనేజీ వ్యవస్థ లేని చోట డ్రైనేజీ ఏర్పాటు చేయడం వంటి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

బస్టాండ్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం షెడ్, కుర్చీలు ఏర్పాటు చేయాలని, ప్రధాన కూడళ్ల వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. వీధి దీపాలు లేని ప్రాంతాల్లో వీధి దీపాలు, అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిర్ర వీరస్వామి, సురిగిళ్ల భాస్కర్, ఎం.డి. మెహరాజ్, మరిపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణికి రూ. 55 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి

**ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ మంచిర్యాల సీసీసీ కార్నర్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో "సింగరేణి బకాయి.. బీజేపీ లడాయి" ధర్నా సింగరేణి మనుగడను ప్రశ్నార్థకంగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు బీజేపీ సంపూర్ణ మద్దతు.**



నస్పూర్(మంచిర్యాల:),సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన రూ. 55 వేల కోట్ల బకాయిలను (అసలు, వడ్డీతో సహా) తక్షణమే విడుదల చేయాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. సింగరేణి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో మంచిర్యాల సీసీసీ కార్నర్ వద్ద చేపట్టిన "సింగరేణి బకాయి.. బీజేపీ లడాయి" నిరసనగా ధర్నా కార్యక్రమానికి ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ శాసనసభ్యులు శ్రీ పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, సింగరేణి పరిధిలోని జిల్లాల బీజేపీ అధ్యక్షులు, ముఖ్య నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వాల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు:

సంస్థ మనుగడకే ముప్పు: గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను రూ. 28 వేల కోట్ల అప్పులపాలు చేస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ బకాయిలను రూ. 55 వేల కోట్లకు చేర్చి సంస్థ మనుగడనే ప్రశ్నార్థకంగా మార్చిందని మండిపడ్డారు.

క్షీణిస్తున్న శాశ్వత ఉద్యోగాలు: ఒకప్పుడు సింగరేణిలో 1.16 లక్షల మంది పర్మినెంట్ కార్మికులు ఉండేవారని, ప్రస్తుతం ఆ సంఖ్య కేవలం 39 వేలకు పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరో 70 వేల మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులుగా అరకొర వేతనాలతో పనిచేస్తున్నారని, వీరిపైనే వేలాది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని పేర్కొన్నారు.

ప్రభుత్వాల నిర్లక్ష్యం: గతంలో కార్మికులు ధర్నా చేస్తే ప్రభుత్వాలు దిగివచ్చి పరిష్కరించేవని, కానీ నేటి పాలకులు ప్రజా ఉద్యమాలను కనీసం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కార్మికులకు రక్షణ పరికరాలు కల్పించాలి: కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేయడం తగదని, సింగరేణి కార్మికులకు అవసరమైన అన్ని రకాల పనిముట్లు, ఆధునిక రక్షణ పరికరాలను వెంటనే సమకూర్చాలని డిమాండ్ చేశారు.

సింగరేణి పరిరక్షణ కోసం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి నిరంతరం పోరాడుతున్నారని ఈటల ప్రశంసించారు. సింగరేణి కార్మికుల హక్కుల సాధనలో, సంస్థ పరిరక్షణలో భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, బకాయిలు చెల్లించే వరకు పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.



## రాష్ట్ర స్థాయి SGF హ్యాండ్ బాల్ క్రీడలకు ఎంపికైన ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర విద్యార్థులు

నారాయణఖేడ్ సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా చేర్యాలలో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్ హ్యాండ్ బాల్ క్రీడల్లో నారాయణఖేడ్ పట్టణం లోని మైనారిటీ గురుకుల బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్-17 విభాగంలో ఇద్దరు గణేష్, వంశీ , అండర్ - 14 విభాగంలో ఇద్దరు విద్యార్థులు అర్షద్, కుమార్ ఉమ్మడి జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని వీరు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్లు సిద్దిపేట జిల్లా ఎస్.జి.ఎఫ్ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ మరియు మండల విద్యాధికారి తెలిపారు. వీరు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్ హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన విద్యార్థులకు ఖేడ్ మైనారిటీ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాములు వ్యాయామ ఉపాధ్యాయులు అజీజ్, సంతోష్ మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పి.డి మరియు పి.ఇ.టి లు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, హ్యాండ్ బాల్ క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గొర్ల కాపరి మృతి



మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర ) మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని ఊట్ల గ్రామానికి చెందిన చందా ఎల్లమ్మ రోజువారి లాగా గొర్లను మేతకు తీసుకెళ్లడం జరిగింది ఈ క్రమంలో విద్యుత్ వైర్లు తగిలి ప్రమాదవశాత్తు విద్యుత్ శాఖ గురై మృతి చెందిన సంఘటన బుధవారం గూడూరు మండలంలో చోటుచేసుకుంది

# పిల్లల్లోని ప్రతిభను గుర్తించి వారిని సరైన దిశలో ప్రోత్సహించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత

### ---- ఎస్పీ డా. శబరీష్., ఐపీఎస్. కరాటే పోటీల్లో స్వర్ణ పతకాలు సాధించిన పోలీస్ కానిస్టేబుల్ కుమారుడు విఘ్నేష్‌ను అభినందించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపీఎస్



మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర ) : వరల్డ్ ఫునాకోషి షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ముంబైలోని ప్రియదర్శిని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన 37వ ఆల్ ఇండియా / ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో మహబూబాబాద్ జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఉన్న పోలీస్ కానిస్టేబుల్ సోమలింగయ్య కుమారుడు జి. విఘ్నేష్ యాదవ్ ప్రతిభ కనబరిచి రెండు స్వర్ణ పతకాలు సాధించాడు.అండర్-12 ఆరంజ్ బెల్ట్ విభాగంలో అద్భుతమైన ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి రెండు బంగారు పతకాలను విఘ్నేష్ గెలుపొందాడు.ఈ సందర్భంగా సాధించిన విజయానికి గాను, జిల్లా పోలీస్ కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐ.పి. ఎస్ విఘ్నేష్ కు అభినందనలు తెలిపారు. చిన్న వయస్సులోనే జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి జిల్లాకు, పోలీస్ కుటుంబానికి మంచి పేరు తెచ్చాడని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో శ్రమించి మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని విఘ్నేష్‌ను ప్రోత్సహించారు.

అలాగే, విధులు నిర్వహిస్తూనే కుమారుడిని క్రీడల్లో ఎంతో ప్రోత్సహిస్తున్న తండ్రి, కానిస్టేబుల్ సోమలింగయ్యను ఎస్పీప్రత్యేకంగాఅభినందించారు. పిల్లల్లోని ప్రతిభను గుర్తించి వారిని సరైన దిశలో ప్రోత్సహించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత అని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు.

# రాంనగర్ సెక్టార్‌లో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం

### జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30,(విజన్ ఆంధ్ర ) : మహిళ, శిశు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం పోషణ మాసం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని, ఈ క్రమంలో బుధవారం మంచిర్యాల పట్టణంలోని రాంనగర్ సెక్టార్ లో పోషణ మాసం ను ఘనంగా నిర్వహించడం జరిగిందని జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, డివిజన్ కార్పొరేటర్ శ్రీలక్ష్మి, సి డి పి ఓ విష్ణుప్రియ, సూపర్‌వైజర్ జ్యోతి లతో కలిసి గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు సమతుల్యమైన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవన విధానాలను చిన్ననాటి నుంచే అలవర్చాలని తెలిపారు. పోషణ మాసం కార్యక్రమం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులలో పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రత, ప్రారంభ విద్యపై అవగాహన మరింత పెంచాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యకరమైన తరం నిర్మాణానికి తల్లిదండ్రులు, అంగన్‌వాడీ సిబ్బంది, అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.అనంతరం గర్భిణీలకు శ్రీమంతాల కార్యక్రమం, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.సి. సతీష్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ నిర్వాకం

- తప్పుచేసి వర్కర్లపై నిందిస్తున్న వైనం
-విద్యార్థులను వంట మనుషుల్లాగా చేసి చపాతీలు చేపిస్తున్న తీరు
- ఘటన జరిగినప్పుడల్లా, పై అధికారులను తప్పు తోవ పట్టిస్తున్న కిలాడి ప్రిన్సిపాల్



మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర ) తొర్రూరు పట్టణ కేంద్రంలో అన్నారం రోడ్డు వెళ్లే రహదారి పక్కన ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే, గురుకుల పాఠశాలలో, ప్రిన్సిపాల్ తన ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తూ, విద్యార్థులను పని మనుషుల్లాగా పని చేయిస్తూ ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వర్కర్లపై తోసేస్తూ తన తప్పుదాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం ఉన్నత అధికారులకు తప్పుడు సమాచారాన్ని అందిస్తూ, చిరు ఉద్యోగులను వేధిస్తున్న తీరుపై స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈనెల 28 సాయంత్రం 6 గంటలకు విద్యార్థుల చేత కట్టెలు కొట్టించి, విద్యార్థికి పన్ను విరిగి బలమైన గాయమై ప్రమాదానికి గురికాగానే, తను ఎలా తప్పించుకోవాలో మార్గాలు వెతికి, చివరికి అందులో పని చేస్తున్న వర్కర్ ని బలి పశువులు చేస్తున్న తీరుపై అధికారులు దృష్టి సారించకపోవడం చర్చనీయాంశంగా మారింది. తన తప్పుదాన్ని దాచుకోవడం కోసం పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను తన గుప్పిట్లో పెట్టుకొని, వర్కర్ తప్పిదం వల్లనే జరిగిందని తన ఇష్టానుసారమైన తీర్మానాలు చేసి వర్కర్ ను సంతకం పెట్టమని, లేదంటే నిన్ను తొలగిస్తానని బెదిరిస్తూ , వాచ్మెన్ ను విధులకు రాకుండా అడ్డుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అదేవిధంగా ప్రిన్సిపల్ తరగతి గదులలో తిరిగి , ఈ ఘటనపై ఎవరు నిజాలు చెప్పకూడదని, విద్యార్థులను కూడా బెదిరింపులకు, గురి చేస్తున్నాడని ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. గత తొమ్మిది సంవత్సరాలుగా వాచ్ మెన్ గా పని చేస్తున్న మంగీలాలను, ప్రిన్సిపల్ నేను చెప్పినట్టు వింటే పై అధికారులతో మాట్లాడుతానని, లేదంటే నువ్వు ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో నిన్ను విధులకు హాజరు కానివ్వనని, వెళ్లగొట్టాడంటే అతని యొక్క వికృతి చేష్టలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని చెప్పడానికి ఇంతకంటే సాక్ష్యం ఏముంటుంది. ఇంత జరుగుతున్న జిల్లాలో ఉన్నత అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేయకపోవడం విశేషం.

నన్ను ఏ కారణం చే తొలగిస్తారు సార్ బాధితుడు మంగీలాల్

అదేవిధంగా ఆ పాఠశాలలో గేట్ వాచ్మెన్ గా పనిచేస్తున్న మంగీలాల్, ఆ ఘటనకు నాకు సంబంధం ఏమిటి సార్, అని ప్రిన్సిపాల్ ను ప్రశ్నిస్తే విద్యార్థి ప్రమాద ఘటనకు నువ్వే బాధ్యత వహించాలి అంటూ వేధిస్తూ తనను డ్యూటీకి రాకుండా అడ్డుకుంటున్నాడని, స్థానిక ఎంపీడీవో నిన్ను తొలగించమని నాకు చెప్పాడని, ప్రిన్సిపాల్ చెబుతున్నాడని ఆయన పేర్కొన్నారు., గత ఎనిమిది నెలల క్రితం కూడా తన భార్య శ్రీదేవి ని కూడా ఏ కారణం లేకుండా తొలగించి, ప్రిన్సిపల్ ఆర్ సి ఓ పై ప్రిన్సిపల్ ఒకరిపై ఒకరు చెప్పుకొని విధులకు రాకుండా అడ్డుకున్నాడని గతంలో ఉన్న ఆర్సీఓకు చెప్పిన ఎలాంటి ప్రయోజనం లేదని, నూతన ఆర్ సి ఓ కూడా అంశంపై కలిసిన , ఎలాంటి ప్రయోజనం జరగలేదని,ఇప్పుడు నన్ను టార్గెట్ చేశాడని బాధితుడు మీడియా ముందు కన్నీరు మున్నీరయ్యారు. ఈ అంశంపై మీడియా ప్రతినిధి స్థానిక ఎంపీడీవో వెంకటేశ్వర్లను వివరణ కోరగా, నేను ఎవరిని తొలగించమని చెప్పలేదని, ఒకరిని తొలగించే అధికారం నాకు లేదని, గురుకుల పాఠశాలలో ఆహారం ఏ విధంగా పెడుతున్నారు , విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తున్నారా లేదా పర్యవేక్షించుగా మాత్రమే నా బాధ్యతలు ఉన్నాయన్నారు. ఈ విషయంపై పాఠశాల ప్రిన్సిపాల్ చెప్పే మాటలకు ఎంపీడీవో మాటలకు ఎలాంటి పొంతన లేకపోవడం తొర్రూరు పట్టణ కేంద్రంలో హాట్ టాపిక్ గా మారింది. కావున జిల్లా కలెక్టర్ ఈ అంశంపై సమగ్ర విచారణ చేపట్టి నిజాన్ని నెగ్గు తేల్చి ప్రిన్సిపాల్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నాడు.